



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు | బుధవారం 01 అక్టోబర్ 2023 | www.navatelangana.com


మిర్యాలగూడసభలో..


హుజూర్‌నగర్ సభలో..


దేవరకొండ సభలో..

గోదావరి జలాలతో ...
సాగు, తాగునీటికి శాశ్వత పరిష్కారం

- దళితబంధుతో దళితుల్లో ఆత్మవిశ్వాసం
- యాదాద్రి ప్లాంట్‌లో స్థానికులకే ఉద్యోగాలు
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆయకట్టులో భవిష్యత్తులో గోదావరి జలాలతో సాగు, తాగు నీటి శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది ఆశించిన వర్షాలు లేకపోవడంతో కృష్ణా నదిలో నీళ్ల తక్కువగా వచ్చాయని, ఉన్నదాంట్లోనే సాగు, తాగునీటికి సద్దుతున్నామన్నారు. ఆయకట్టులో ఎప్పుడు ఏదో ఒక ఉద్యమం జరుగుతూనే ఉంటుందని అలా జరగకుండా ఉండాలని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోని గోదావరి జలాలతో సాగు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. గోదావరి జలాలు ఉదయ సముద్రం ద్వారా పెద్దదేవులపల్లి రిజర్వాయర్‌కు తీసుకొచ్చి దాని ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. కాల్వ చివరి భూముల వరకు నీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఆనాడూ టేయిల్‌లాండ్ భూములకు నీటిని విడుదల చేయాలని టెద్ద ఉద్యమం జరిగిందని, అప్పుడు జిల్లా అధ్యక్షుడిగా తిప్పన విజయసింహారెడ్డి ఉన్నారని, నీటి విడుదల కోసం వేలాది మంది రైతులతో అధికారులను నిలదీశామని, నీళ్ల ఇవ్వకపోతే కాల్వ తూములను బద్దలు కొడ్తామని హెచ్చరించామని, తెల్లారేలోసే నీళు వచ్చాయన్నారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ దళితుల కోసం పట్టించుకోలేదన్నారు. దళితుల్లో ఆత్మ విశ్వాసం తీసుకొచ్చేందుకు దళితబంధు పథకాన్ని తీసుకొచ్చామన్నారు. దళిత సమాజం ఆలోచించుకోవాలని అన్నారు. శుద్ధమైన మంచినీరు అందించాలని, మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి గోస తీర్చామన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు చాలా హుషారుగా ఉన్నాడని, ఇంత హుషారుగా ఉంటారని నాకు తెలియదని, అతను న్యాయంగా ఇమాందారి(న్యాయబద్ధం)గా చేస్తారని పొగిడారు. ఇన్ని

మిగతా సీఎస్‌లో...



నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ శాసన సభకు జరుగనున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్‌వి.కర్ణన్ సూచించారు.మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో నల్గొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. నవంబర్ 3 నుండి నామినేషన్ ల స్వీకరణకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి సూచనలు చేశారు. అకౌంటింగ్ టీమ్,వివిటి, సివిజిల్,హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి గదిలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని, నామినేషన్ సమయం రికార్డ్ చేయాలని అన్నారు. నామినేషన్ సందర్భంగా 100 మీల పరిధి మార్కింగ్ చేసి నామినేషన్ వేసేందుకు వాహనాలను ఎన్నికల నిబంధనల మేరకు అనుమతించాలన్నారు. ఆయన వెంట రిటర్నింగ్ అధికారి రవి,తహశీల్దార్ రవి, టూ టౌన్‌సబ్ ఇన్‌స్పెక్టర్ నాగ రాజు ఉన్నారు.



నేరేడుచర్ల, గరిడేపల్లి పీఎస్‌లను సందర్శించి ఎస్పీ

8లో...



ఉద్యోగ, కార్మికుల డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

8లో...

కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి

- ఇచ్చిన హామీలను అమలు చేయని బీఆర్‌ఎస్
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ -రామన్నపేట

ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా నియంత పాలన కొనసాగించిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని, ఈ శాసనసభ ఎన్నికల్లో బీఅర్‌ఎస్ పార్టీని ఓడించాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కోరారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండవ సారి అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. డబుల్ బెడ్రూం నిర్మాణాలు, దళితులకు మూడెకరాలు, ఉద్యోగ నియామాకాలు, రేషన్ కార్డుల జారీలో మాటలే తప్ప చేతలు లేవన్నారు. పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని మద్యం మత్తులో ముంచి విద్య, వైద్యాన్ని గాలికొదిలేసిందన్నారు. ఉద్యోగాల నియామకాల పరీక్షల్లో పేపర్ లీకేజీలు, నిర్వాహణ లోపాలతో



నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రాజకీయ అవకాశవాదంతో బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకుని, మెతక వైఖరిగా వ్యవహరిస్తుందన్నారు. ఓటు ఆయుధంతో ప్రజలు ప్రజా వ్యతిరేక పాలనను తుదముట్టించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బల్గూరి అంజయ్య, కూరెళ్ళ నరసింహ చారి, కందుల హనుమంతు, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, కల్లూరి నగేష్, బావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, మేడి గణేష్, ఎండి రషీద్ తదితరులు పాల్గొన్నారు.

4న న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఈ నెల 4న హైదరాబాదులోని జలవిహార్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో అధిక సంఖ్యలో ఉమ్మడి నల్లగొండ జిల్లా న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా బీఆర్ఎస్ లీగల్ సెల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ నేతి రఘుపతి పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొడలోని కోర్టు ప్రాంగణంలో రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, బోయినపల్లి వినోద్ కుమార్, కాలేరు వెంకటేష్, తదితర ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో న్యాయవాదులు గోలి అమరేందర్ రెడ్డి, సయ్యద్ జమీల్, సతీష్ కుమార్, ప్రవీణ్ కుమార్, దాసరి యాదగిరి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో రాష్ట్రీయ ఏక్తా దీవస్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

రాష్ట్రీయ ఏక్తా దివస్ ను పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడడానికి అంకితభావంతో కృషి చేస్తానని, తోటి వారందరిలో ఈ భావనను పెంపొందించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని, సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనికతతో దేశానికి సమకూరిన అంతర్గత భద్రతను పటిష్టపరిచేందుకు తోడ్పాటును అందిస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. ఓ. మోతి లాల్, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎంజీయూలో ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దీవస్

నార్కట్‌పల్లి: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను ఎన్ఎస్ఎ సెల్, వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ చొల్లేటి గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్దార్ వల్లభాయ్ పటేల్ గొప్పతనాన్ని వివరించారు. దేశంలోని 540 పైచీలుకు స్వతంత్ర సంస్థానాలను భారత్‌లో విలీనానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఓఎస్‌డిటు సి ప్రొఫెసర్ అల్వాల రవి ఆడిట్ సెల్ డైరెక్టర్ కొప్పుల అంజి రెడ్డి కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆకుల రవి సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ఎస్ అన్నపూర్ణ బుట్టి విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రశాంతి డాక్టర్ మచ్చేందర్ డాక్టర్ ఒగ్గు సైదులు రామచంద్రుడు మారేశ్వరరావు స్వప్న మరియు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

వేముల వీరేశం గెలుపు ఖాయం



● శాసన మండలి మాజీ డిప్యూటీచైర్మన్ నేతి విద్యాసాగర్

నవతెలంగాణ-నార్కట్ పల్లి

రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తొలి విజయం నకరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం దేననీ శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం మొదటిసారిగా నార్కట్ పల్లి పట్టణానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మునుగోడు చౌరస్తా నుంచి నల్లగొండ చౌరస్తా వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని వేముల వీరేశం సేవా తత్పరుడు అని ప్రజల్లో ఉండి సేవ చేసే గుణం కలిగిన వాడు అలాంటి వ్యక్తిని గెలిపించాల్సిన అవసరం ఉంది అన్నారు. అంతకంటే ముందు 39వ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి దూదిమెట్ల సత్తయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జెర్రిపోతుల భరత్ గౌడ్, యువ జన నాయకులు అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, పైళ్ల నరసింహ, రమేష్, పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌ను వెంటనే తొలగించాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



మహిళా లెక్చరర్‌ను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను విధుల నుండి వెంటనే తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఐఓకు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుంచం కావ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు చదువు చెప్పే మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ.. లైంగికంగా వేధిస్తున్నారని ఇదే కళాశాల చెందిన ఇతని మీద ఇంటర్ బోర్డు కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. హాలియా పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ప్రిన్సిపల్ పై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయినట్లు తెలిపారు. మహిళా లెక్చరర్ ను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్, శంకర్ పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా ఆదరించండి

● ఏఐఎఫ్‌బీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ-మాడుగులపల్లి

పేదల కష్టనష్టాలు తెలిసిన వాడిగా ఈ నల్లగొండ గడ్డమీద పుట్టిన బిడ్డగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, తనను ఆదరించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ దాచారం, చెరువుపల్లి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మాడుగులపల్లి మండలంలోని దాచారం చెరువుపల్లి గ్రామాలలో గడపగడపకు ప్రచారం చేస్తూ వారందరినీ సింహం గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని విజ్ఞప్తి చేశాడు. ఈ సందర్భంగా పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ 70 ఏళ్లుగా ప్రాంతేతరులు అధిపత్య శక్తులు నల్లగొండను శాసిస్తున్నాయని, నల్లగొండ సంపదను సకలం దోచుకుంటున్నారని అలాంటి వారికి రాజకీయ ముగింపు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంట్ల



రాంబాబు, కట్ట చంద్రారెడ్డి, వెంకట్రెడ్డి, సైదులు, జానయ్య గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హామీలను నమ్మే పరిస్థితి లేదు

● భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ జ్యోతిష్

నవతెలంగాణ-మునుగోడు



ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ హామీలను నమ్మే పరిస్థితి లేదని, గత పది ఏండ్లుగా రాష్ట్రంలో నియంతృత్వ పాలనను ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తున్న మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం యువత సైనికుల్లా పనిచేయాలని భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ జ్యోతిష్ హెచ్ఎం పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెద్దగొని రమేష్ గౌడ్ , యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వెలిమినేటి సురేష్, యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ ,యువజన కాంగ్రెస్ గట్టుపల్లి మండల అధ్యక్షులు పెద్ద గొని నరేందర్ ,మనీ, సాయి, పూర్ణ ,ప్రసాద్ ,దెబ్బటి ఉదయ్, బోయ వెంకటేష్ ,బంగారం, అంజి ,ఉదయ్ ,గట్టుప్పల్ ఆది, శేఖర్ పాల్గొన్నారు.

జిల్లా సాధన సమితి సభ్యుల అరెస్టు అన్యాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరుతూ గత రెండు సంవత్సరాలుగా శాంతియుతంగా ఉద్యమిస్తున్న జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులను ముఖ్యమంత్రి మిర్యాలగూడ పర్యటన సందర్భంగా అరెస్ట్ చేయడం అన్యాయమని జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ జాడి రాజు, మాల మహనాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళపల్లి రవిలు అన్నారు. మంగళవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు ప్రజలందరి కోరిక అని అన్నారు. జిల్లా సాధన సమితి నాయకులను మిర్యాలగూడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ తీసుకుపోయి అనంతరం త్రిపురరాం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాడ్గుల శ్రీనివాస్, వజ్జగిరి అంజయ్య,మచ్చ ఏడుకొండల్, సైధానాయక్,మురళీ, కుతుబుద్దిన్, దుర్గా ప్రసాద్ తదితులున్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



మాడుగులపల్లి మండలం చెర్వుపల్లిలో 15 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం నల్గొండ పట్టణంలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో వడ్డే సైదిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హస్తం కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంతా కలిసి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

గాయపడిన వ్యక్తికి రూ.50 వేలు సాయం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని 1వ వార్డు పానగల్‌కు చెందిన గాదరి అజయ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు పోగొట్టుకోగా.. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు మంగళవారం అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పంపిన రూ.50 వేలను అతని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆలకుంట్ల నాగరాజు, బుర్రి యాదయ్య, మాజీ కౌన్సిలర్ రుద్రాక్ష వెంకన్న,గుండగోని యాదయ్య, పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, కోమ్మనబోయిన జానీ, యూసుఫ్, గాదరి వినయ్, ఆలకుంట్ల శ్యామ్, వరికుప్పల శ్రీకాంత్, ఆలకుంట్ల అశోక్, గాదరి అనిల్, ఓర్సు రాములు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | నవంబర్ 01,2023 | www.navatelangana.com

జ్ఞానేశ్వర్ రాజీనామాతో పోయిందేమి లేదు

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామాతో పోయిందేమీ లేదని తెలుగు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బడుగు, బలహీన వర్గాల ఆదరణ, కార్యకర్తల త్యాగాల పునాదులతో తెలంగాణ రాష్ట్రంలో పాతుకుపోయిన పార్టీ తమదన్నారు.ఇప్పుడే కాదు గతంలో కూడా ఎందరో నాయకులు పార్టీ ద్వారా లబ్ది పొంది ఏరు దాటినాక తెప్పను తగలేసినట్లు పార్టీ మారారని చెప్పారు. ప్రస్తుత అధికార బీఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలలో ముఖ్య నాయకుల స్థానంలో ఉన్నది తెలుగుదేశం పార్టీ విద్యాలయంలో ఎన్టీఆర్, చంద్రబాబుల దగ్గర ఓనమాలు నేర్చిన వారేనన్నారు.నేటి కార్యకర్తలే రేపు నాయకులై పార్టీని తమ భుజస్కంధాలపై వేసుకొని పార్టీకి పూర్వ వైభవం తెస్తారని ధీమా వ్యక్తం చేశారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలి

- మిర్యాలగూడ, వైరా స్థానాలను సీపీఐ(ఎం) కేటాయించాలి
- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గసభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-మోతె

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు కోరారు.మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మతోన్మాద విధానాలు అనుసరిస్తున్న బీజేపీని ఓడించాలని కోరారు.ప్రజా వ్యతిరేకవిధానాలను అనుసరిస్తున్న బీఆర్ఎస్‌ను ఓడించాలని కోరారు. కాంగ్రెస్ చెప్పినట్టుగానే మిర్యాలగూడ, వైరా స్థానాలను సీపీఐ(ఎం) కేటాయించాలని డిమాండ్ చేశారు.సీట్ల విషయంలో కాంగ్రెస్ నాన్చుడుధోరణిని విడనాడాలన్నారు.లేనిపక్షంలో సూర్యాపేట జిల్లాలో ఉన్న నాలుగుస్థానాలలో కలిసి వచ్చే లౌకిక శక్తులను కలుపుకొని పోటీ చేస్తామన్నారు.మోతె మండలంలోని బీక్యాతండా గ్రామంలో పార్టీ మండలకమిటీ సభ్యులు బానోతు లచ్చీరాంనాయక్‌ను బలవంతంగా బీఆర్ఎస్ కండువా కప్పడం సరికాదన్నారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి ములుకూరు గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులుగుంట గాని ఏసు, సీపీఐ(ఎం) మోతె గ్రామకార్యదర్శి దోసపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం అక్టోబర్ 31, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ డ్రాయింగ్, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జి.లక్ష్మయ్య అధ్యక్షతన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, వైస్ ప్రెసిడెంట్ కే.సూర్యనారాయణరెడ్డి, జి .సత్యనారాయణ, కే.శీనివాసరావు, లయన్స్ సభ్యులు సీహెచ్ విశ్వనాథ్, కళాశాల అధ్యాపకులు ఎస్.మాధవి, సత్యనారాయణరెడ్డి, కె.శ్రీనివాస్,జి.సునీత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మరో షాక్

- జెడ్పీటీసీ రాపోలునర్సయ్య కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఓ పక్క ముఖ్యమంత్రి కేసీఆర్ హుజూర్‌నగర్‌లో పర్యటిస్తుండగా మరోపక్క అదే నియోజకవర్గంలోని బీఆర్ఎస్ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో మంగళవారం నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్‌కు పంపించానన్నారు.పార్టీ బలోపేతానికి, సంక్షేమ పథకాల అమలును ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహాయ సహకారాలతో కృషి చేశానన్నారు.కానీ కొంతకాలం నుండి తనకు సరైన గుర్తింపు ఆదరణ ఇవ్వకుండా, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఒక ఉత్సవ విగ్రహంగా చేశారన్నారు.ఆత్మాభిమానం చంపుకోలేక బీఆర్ఎస్‌కు రాజీనామా చేశానన్నారు.



లంబాడీలను మోసగిస్తున్న సీఎం కేసీఆర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట సీఎం కేసీఆర్ గిరిజనులను మోసం చేస్తూ పాలన సాగిస్తున్నాడని లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ బాలునాయక్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానని మాట ఇచ్చి సీఎం కేసీఆర్ విస్మరించారని మండిపడ్డారు.రాష్ట్రంలో రోజురోజుకు గిరిజనులపై దాడులు పెరుగుతున్న వాటిని అరికట్టడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.అన్ని రాజకీయ పార్టీలు గిరిజనులను కేవలం ఓటుబ్యాంకుగా చూస్తున్నాయే తప్ప గిరిజనుల అభివృద్ధికి సహకరించడం లేదని విమర్శించారు.గిరిజనులకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే పార్టీలకే గిరిజనుల మద్దతు ఉంటుందని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో యువ న్యాయవాది నిఖిల్ నాయక్ హత్య జరిగి రోజులు గడుస్తున్న ఇప్పటికీ న్యాయం చేయకపోవడం దారుణమన్నారు.అనంతరం సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా కేశవపురం రాజునాయక్, తండాకు చెందిన రమేష్‌నాయక్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బాలునాయక్ నియమక పత్రం అందజేశారు.ఈ సమావేశంలో ఆ సేన జిల్లా అధ్యక్షుడు బానోతు హరీష్‌నాయక్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు నర్సింహానాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు లకావత్ వీరన్ననాయక్, అశోక్‌నాయక్, సాయినాయక్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టోను గడపగడపకు చేర్చాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

గడప గడపకు మేనిఫెస్టోను చేర్చే బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులదే అని శాసనసభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో యుద్ధానికి బీఆర్ఎస్ సైనికులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు రాబోయే 30 రోజుల పాటు నిరంతరం ప్రజాక్షేత్రం లో బీఆర్ఎస్ సైనికులు తిప్పి కొట్టాలి అని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ హామీలు నీటిమూటలే అన్న ఎమ్మెల్యే , మ్యానిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేసిన ఘనత దేశంలో బీఆర్ఎస్‌దేనన్నారు.చేసినవి ప్రజలకు చెప్పడానికి బీఆర్ఎస్‌కు వంద ఉంటే.. చెప్పుకోవడానికి కాంగ్రెస్‌కు ఏమీ లేవన్నారు.మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే... గెలిచేది బీఆర్ఎస్ పార్టీనేనన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 14 ఏండ్లపాటు ఉద్యమించి, కేంద్రంతో కొట్లాడి సాధించుకొన్న తెలంగాణను ఈ పదేండ్లలో సాగు, తాగునీరు, మౌలిక వసతులు, సబ్బండ వర్గాల అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాలు, దేశంలోనే మిన్నగా ఐటీ అభివృద్ధి, రైతుల సర్వతోముఖాభివృద్ధితో ముందుకుపోతున్న తీరుస్పష్టంగాకనిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు హామీలు నీటిమూటలేనని, వారికి మాటలు తప్ప చేతలు తెలియవని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, మండల సమన్వయ కమిటీ సభ్యులు, పట్టణ పార్టీ అధ్యక్షులు, పట్టణ ముఖ్య నాయకులు, మండల ముఖ్య నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలు కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం



- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల కాలంలో నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగాలలో జరిగిన అవకతవకల విషయంపై కానిస్టేబుల్ అభ్యర్థులు బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌కు మద్దతు తెలిపారు.మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు.నీళ్లు,నిధులు,నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటే ఆ నీళ్లు,నిధులు, నియామకాలు ఎటు పోయాయో బీఆర్ఎస్ నాయకులు ప్రజల ముందు చెప్పాలని డిమాండ్ చేశారు.పదేండ్లుగా ఎలాంటి ఉద్యోగ అవకాశం కల్పించకపోవడంతో పాటు పేపర్ లీకేజీతో నిరుద్యోగ యువత ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఉంటే ఆర్థికంగా నిలదొక్కుకుంటారని ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా ఉచిత పథకాల పేరుతో మభ్యపెడుతున్నారని ఆరోపించారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో 46 జీవో ద్వారా నిరుద్యోగులు ఇబ్బంది పడుతుంటే మంత్రి జగదీశ్‌రెడ్డి కనీసం దాని గురించి మాట్లాడలేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలకు నిరసనగా 100 మంది కానిస్టేబుల్ అభ్యర్థులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారని తెలిపారు.ఈ సమావేశంలో కానిస్టేబుల్ అభ్యర్థుల సంఘం అధ్యక్షుడు యాసం ప్రదీప్, నాయకులు మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగానాయక్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు మీర్ అక్బర్, సీనియర్ అడ్వకేట్ బానాల విజయ్, బీఎస్పీ పార్టీ జిల్లా మహిళా కన్వీనర్ ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

పదేండ్లకాలంలో మంత్రి అపాయిట్‌మెంట్ ఇవ్వలే

- బీఎస్పీలో చేరిన తుమ్మల పెన్‌పహాడ్ ఎంపీటీసీ

నవతెలంగాణ-సూర్యాపేట

ఆత్మకూర్ (యస్) మండలం తుమ్మల పెన్‌పహాడ్ ఎంపీటీసీ ఉప్పుల మల్లయ్యయాదవ్ మంగళవారం స్థానిక బీఎస్పీ పార్టీ కార్యాలయంలో అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కండువాను కప్పుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో బీసీలెవ్వరూ క్యాంపు ఆఫీస్‌పై వరకు వెళ్లలేదన్నారు.ఊరికో రెడ్డి ఏజెంట్‌ను ఏర్పాటు చేసుకొని వారికి మాత్రమే అవకాశం కల్పిస్తారని విమర్శించారు.రెడ్డి నాయకుల పాలనలో ఉండలేక బహుజన బిడ్డయిన వట్టె జానయ్య యాదవ్‌కు మద్దతు తెలపడం కోసమే బీఎస్పీలో చేరుతున్నట్టు తెలిపారు.అనంతరం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ మాట్లాడుతూ మంత్రి వద్ద బహుజనులకు ఎంత అవమానం జరుగుతుందో ప్రతిఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందన్నారు. బహుజనులంతా ఏకమై మంత్రికి ఎన్నికల రూపంలో తగిన బుద్ధి చెప్పాలని, కోరారు.ఈ సమావేశంలో ఇస్తాలపురం ఎంపీటీసీ చెరుకు ఇందిర, 6వ వార్డు కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగానాయక్, పిడమర్తి ఉమేష్, పొట్టిపెంజర రమేష్, ప్రేమ్‌సుందర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



పగడాల రామచంద్రారెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని శ్రీమన్నారాయణకాలనీలో పట్టణ ప్రముఖ న్యాయవాది పగడాల రామచంద్రారెడ్డి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో మంగళవారం చేరారు.ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అనంతరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.కోదాడ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, కేఎల్ఎన్.ప్రసాద్, గాలి శ్రీనివాస్‌నాయుడు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

గోదావరి జలాలతో ... సాగు,తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం


మిర్యాలగూడలో..

సంవత్సరాల్లో ఒక్కసారి కూడా వ్యక్తిగత పని అడగలేదని, పట్టణ అభివృద్ధి, గిరిజన, పారిశ్రామిక, నియోజకవర్గ అభివృద్ధి కోసం తపించేవాడని పేర్కొన్నాడు. సభ ప్రాంగణానికి వచ్చేటప్పుడు కేసీఆర్ కళాభారతిని చూపించాడని, ఎంతో ఆనందం కలిగించిందని, రూ.6.50కోట్లతో నిర్మించిన ఆ భవనాన్ని చూస్తేనే భాస్కర్‌రావు పనితీరుకు నిదర్శనంగా నిలిచిందన్నారు. నిరంతరం ప్రజా సేవ కోసం తపిస్తున్న భాస్కర్‌రావును లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కేసీఆర్ కాళ్లు మొక్కైనా ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తా... ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్షను కేసీఆర్ కాళ్లు మొక్కైనా నెరవేరుస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఈ విషయం కేసీఆర్ మదిలో ఉందని ఎన్నికల తరువాత ఒప్పించి సాధిస్తానని తెలిపారు. మిర్యాలగూడకు


మిర్యాలగూడలో..

మెడికల్ కాలేజీ, ఐటీ హబ్ ఇవ్వాలని, ప్రభుత్వ మహిళ జూనియర్, డిగ్రీ కాశాలను ఏర్పాటు చేయాలని కేసీఆర్‌ను కోరారు. నియోజకవర్గంలో రూ.2526కోట్లతో సంక్షేమం, రూ.29171కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని, గ్రామాల్లో, తండాల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రూ.400కోట్లతో మిర్యాలగూడ మున్సిపాలిటిని అభివృద్ధి చేశానన్నారు. 54వేల మందికి రైతులకు రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందించాలమని, రైతుబీమా ద్వారా 98 మందికి సుమారు రూ.40కోట్ల ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. 8,200 మందికి సీఎం సహాయ నిధి కింద రూ. 15కోట్లను అందించామన్నారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం కింద 5,800 మందికి రూ.58కోట్లను అందించామని, ఆసరా పింఛన్ల కింద 28వేల మందికి పింఛన్లు చేయూతనందించడం జరిగిందన్నారు. రూ.వెయ్యి కోట్లతో ఐదు లిఫ్టుల పది లిఫ్టుల నిర్మాణం చేస్తున్నామని, ఇవి పూర్తయితే 50వేల ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలమవుతుందన్నారు. రూ.18కోట్లతో ఏరియా ఆసుపత్రిని 200పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. రూ. 180కోట్లతో సాగర్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, జడ్పీ ఛైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ నారాయణరెడ్డి, యువ నాయకులు నల్లమోతు చైతన్య, సిద్దార్థ, మార్కెట్ ఛైర్మన్ బైరం బుచ్చయ్య జడ్పి కోఆప్షన్ మోసిన్‌అలీ, బీఆర్ఎస్ జిల్లా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో నిలబడ్డ వ్యక్తుల వెనక ఏ పార్టీ ఉందో ఆలోచించాలి ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

మఠంపల్లి : ఎన్నికలు వచ్చాయంటే ఓటర్లు గాయగాయి కావద్దు,ఎన్నికల్లో నిలబడ్డ వ్యక్తి ఎవరు,వారి వెనకాల ఉన్న పార్టీ వైకెరెంటి,ఆపార్టీకి ప్రజాస్వామ్య పరిణతి ఉందా లేదా, మంచి చెడులు ఆలోచించి ఓటు వేయాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణకేంద్రంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. కాంగ్రెస్ వాళ్లకు పదవులు వస్తే


హుజూర్‌నగర్‌లో

చాలు ప్రజలు ఎటుపోయిన వారికి అవసరం లేదన్నారు. అందుకే వారి పాలనలో ప్రజలు ఎన్ని కష్టాలు పడ్డారో మీరే ఆలోచించండన్నారు. టిఆర్ఎస్ వచ్చిన తర్వాత ప్రజల కష్టాలు ఒక్కొక్కటి తీరుస్తూ ముందుకు పోతున్నాం. కాంగ్రెస్ పాలనలో దళితు,గిరిజనుల ఓట్లు వేయించుకున్నారే తప్ప వారిని పట్టించుకోలేదన్నారు.తాము అధికారంలోకి రాగానే దళితులకు దళిత బంధు,గిరిజన తండాలను గ్రామపంచాయ తీలు చేసివారిని అభివృద్ధిలో తెచ్చానన్నారు. కాంగ్రెస్ వాళ్ల ఎన్నికలు వస్తే గోల్మాల్ చేసే ఓట్లు వేయించుకోవాలని చూస్తారు. వారి నమ్మకండి నేను కోదాడ సభలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టవలసిన చోట కాకుండా ఆంధ్ర పాలకులకు అవసరం ఉన్న చోట కట్టారని, అనాడు తెలంగాణ ప్రాంత కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారంటే, ఉత్తముకు కుమార్ రెడ్డి ఎగిరి పడుతున్నాడు ఎందుకన్నారు. 2003లో సాగర్ ఎముకలో పరిధిలో వేసిన పంటలు ఎండిపోతుంటే తాను స్వయంగా డాం మీదకు వచ్చి ప్రభుత్వాన్ని హెచ్చరించడంతో వెంటనే నీరు విడుదల చేశారని గుర్తు చేశారు.తెలంగాణ కోసం 58 ఏండ్లు ఏడ్చినం ఏదో ఒకలా తెలంగాణ తెచ్చుకున్నాం. అధికారంలోకి వచ్చిన వచ్చిన తర్వాత రైతులను బలోపేతం చేశాం.మూడు కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశాం.ఈసారి అధికారంలోకి రాగానే పంజాబ్ రాష్ట్రాన్ని మించి నాలుగు కోట్ల టన్నుల పండించే స్థాయికి రైతులను తీసుకెళ్లే బాధ్యత నాది అన్నారు.అలు లేదు సూలు లేదు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే నేనంటే నేనే ముఖ్యమంత్రిని డజన్ మంది ప్రచారం చేసుకుంటున్నారు అన్నారు. ఉత్తమ్ రైతుబంధు వద్దంటే పీసీసీ అధ్యక్షుడు,బట్టీలు ధరణి ని బంగాళాఖాతంలో తొక్కుతామంటున్నారు.రాహుల్‌కు ఎద్దు ఎగసం ఉందో లేదో తెలియదు కానీ ఆయన ధరణి వద్దంటున్నాడన్నారు. ఉత్తమ్ గడ్డం తీసుకుని శబ్దాలు చేస్తున్నారు,నీ శబ్దం ఎవరికి కావాన్నారు. అభివృద్ధి పథకాలను వివరించారు. నియోజకవర్గ కృష్ణపట్నం పోర్టుకు దగ్గరగా ఉందని నియోజకవర్గంలో ఇండస్ట్రీ ఎల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు.ఎమ్మెల్యే కోరిక మేరకు సాగర్ ఎడమ కాలువకు అధికారులతో చర్చించి నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఇంటికి వెళ్లి ఆలోచించి మూడోసారి బీఆర్ఎస్ ని గెలిపించాలన్నారు. నాయకులు ప్రతి ఇంటికివెళ్లి పార్టీ మ్యానిఫ్యాస్టో అందించాలని సూచించారు.ఈ సభలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి,మంత్రి జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, బాలమల్లు, మధుసూదనాచారి, శంకరమ్మ పాల్గొన్నారు.

రూ.4000 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

హుజూర్‌నగర్‌టౌన్: గడిచిన 20 ఏండ్లలో నియోజకవర్గంలో ఏనాడూ జరగని అభివృద్ధిని తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక రూ.4000 కోట్లతో శరవేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో జరిగిన బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాదసభలో ఆయన మాట్లాడారు. 2019 ఉపఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచాక సీఎం కేసీఆర్ సహకారంతో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు.ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఆ దిశగా ముందుకెళ్లామన్నారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోరూ. కోటి నుండి రూ.10 కోట్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.నేడు సీసీరోడ్డు లేని గ్రామమేలేదన్నారు.20 ఏండ్ల పాటు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పని చేసిన వారు ప్రజలకు అందుబాటులో లేకుండా పట్టణాలకే పరిమితమై అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు.ఉపఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం సహకారంతో నియోజకవర్గ కేంద్రంలో ఆరీఓ కార్యాలయం, ఈఎస్ఐ వైద్యశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గతంలో నియోజకవర్గంలో గిరిజనులను ఓటు బ్యాంకు గానే చూసారే తప్ప వారి అభివృద్ధికి గత పాలకులు ఏమాత్రం పాటుపడలేదన్నారు.తాను సీఎం సహకారంతో తండాలలో అభివృద్ధిని పరుగులెత్తించడంతో పాటు బంజారా భవన్ నిర్మాణం చేపట్టి మఠంపల్లిలోని రైల్వేస్టేషన్‌కు సంత్ సేవాలాల్ నామకరణం చేశామన్నారు.ఆయకట్టులో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మరొకమారు సాగర్ ప్రాజెక్టు నుండి సాగునీటిని విడుదల చేసినట్టయితే రైతులకు పూర్తిస్థాయిలో పంట చేతికొస్తుందన్నారు. నియోజకవర్గంలోని జాన్ పహాడ్,మట్టపల్లి, మేళ్లచెర్వులో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను యాదాద్రి తరహాలో అభివృద్ధి చేసేందుకు సహకరించాలన్నారు. మేళ్లచెర్వు జాతరను రాష్ట్ర జాతరగా ప్రకటించాలని కోరారు. నియోజకవర్గంలో యువత ఎక్కువగా ఉన్నందున స్కిల్ సెంటర్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు చొరవచూపాలని సీఎం ను కోరారు. రానున్న ఎన్నికల్లో మరొక మారు తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, జెడ్పీటీసీలు సైదిరెడ్డి, జగన్‌నాయక్, నర్సయ్య, నాయకులు రమణానాయక్, కాసోజు శంకరమ్మ అట్లూరి హరిబాబు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, కడియం వెంకటొరెడ్డి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్, మీసాల కిరణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి లేదు

దేవరకొండ : రైతుబంధు దుబారాం టా..... మూడు గంటల కరెంటు చాలంట.. కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారని బి ఆర్ఎస్ అధినేత ,సీఎం కేసీఆర్ అన్నారు. వారి మాయమాటలకు మోసపోవద్దన్నారు. మంగళవారం దేవరకొండలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .ఓ కాంగ్రెస్ ఓడు మూడు గంటల కరెంటు చాలు... ఉత్తంకుమార్ రెడ్డి రైతు బంధు దుబారా అంటాడు .కాంగ్రెస్ నాయకులు కోర్టు స్టే తేవడం వల్లనే డిండి లిఫ్ట్ పనులు ఆలస్యం జరిగిందని ,కొద్ది నెలల క్రితమే ఆ చిక్కులు పోయాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా 10 సంవత్సరాలు నిర్లక్ష్యం వహించడం వల్ల ఈ సమస్య ఉత్పన్నం అయిందన్నారు. త్వరలో దిండి లిఫ్ట్ పనులు పూర్తయితే దేవరకొండ దరిద్రం పోతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు అడ్డుపడకపోతే ఈ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యే ఏదన్నారు. 5 రిజర్వాయర్లు ఓ బ్యారేజ్ నిర్మించుకుందామన్నారు .తెలంగాణ రాకముందు ఎట్లా ఉండే ,ఈరోజు ఎట్లా ఉందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కరెంటు, సాగు, తాగునీరు ఏర్పాటు చేసుకొని తెలంగాణ


దేవరకొండలో..

ప్రజల బాధలు తీర్చుకున్నామన్నారు. మా తండాలలో మా రాజ్యం -మా పరిపాలన అనే విధంగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ చేసుకున్నామన్నారు. కాంగ్రెస్ వాళ్లు గిరిజనులను ఓటు బ్యాంకు గా చూసుకోవడం తప్ప ఈ మంచి కార్యక్రమాలు చేయలేదన్నారు. ఓ మంచి వ్యక్తిని గెలిపించుకుంటే అంతా మంచే జరుగుతదన్నారు. దేవరకొండ ప్రాంతం పై తనకు ప్రత్యేక దృష్టి ఉందని, సమయం తక్కువగా ఉండటం క్షమించాలి, ఎన్నికల తర్వాత మళ్లీ మీ దర్శనానికి వచ్చి ఒక రోజంతా మీతోనే ఉంటానన్నారు. ఇక్కడ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. రవీంద్ర కుమార్ ఎవరిని బాధపెట్టే వ్యక్తి కాదని, చక్కటి నాయకుడు అన్నారు. సభకు వచ్చిన జనాలను చూస్తే సంతోషం అవుతుందని ,రవీంద్ర కుమార్ గతంలో కంటే డబల్ 70 నుంచి 80 వేల మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు .చరిత్రలో ఇంత పెద్ద సభ గతంలో ఎప్పుడు జరగలేదని అన్నారు. రైతుబంధు వద్దా ,మూడు గంటల కరెంటు చాలా , అని ప్రజలను ప్రశ్నించి వారి నుండి రైతుబంధు కావాలి, 24 గంటల కరెంటు కావాలని అనిపించారు .ఎన్నికల సమయంలో ఏదో మూడు పార్టీలు పోటీలో ఉండొచ్చు, కానీ పార్టీ చరిత్ర ,వ్యక్తి చరిత్ర ,తెలుసుకొని ఆలోచించి ఓటు వేయాలన్నారు. వచ్చేది మన ప్రభుత్వమే, రవీంద్ర కుమార్ ను గెలిపిస్తే నెల రోజులలో దేవరకొండకు అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేస్తానన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే, అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ ,ఎమ్మెల్సీ మధుసూదనాచారి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ,గుత్తా అమిత్ రెడ్డి, కేతావత్ బిలియ నాయక్ ,కడారి అంజయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లపల్లి:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే డిండి ఎత్తిపోతల పథకం పూర్తవుతదని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆశీర్వాదసభలో ఆయన మాట్లాడుతూ.. దేవరకొండ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి జరిగిందని డిండి ఎత్తిపోతల పథకం పూర్తి కార్యక్రమంతో పాటూ పావురాల గట్టు, పిల్లిగుండ తండాల వద్ద రెండు లిఫ్టులను ఏర్పాటుతో పాటూ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. వారు కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా స్పందిస్తూ ఎన్నికలు అయిపోయిన తర్వాత మళ్లీ దేవరకొండ నియోజకవర్గానికి వచ్చి ఒకరోజు మొత్తం ఉండి డిండి ప్రాజెక్టు పూర్తి తో పాటు ఎక్కడెక్కడ లిఫ్ట్ లు అవసరమో వాటన్ని నిర్మించి ప్రతి గ్రామానికి సాగునీరు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య, యాదవ్ గుత్తా అమిత్ రెడ్డి, బిల్యా నాయక్, కడారి అంజయ్య యాదవ్, కొండమల్లేపల్లి జెడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, టీవీ యాన్ రెడ్డి కే లింగారెడ్డి , కుంభం శ్రీనివాస్ గౌడ్, ఆర్ దసురు నాయక్, పసునూరి యుగంధర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు ,బి ఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



జోరుగా కాంగ్రెస్ ప్రచారం

- భారీగా చేరికలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు.ఇప్పటికే మండలపరిధిలోని అన్ని గ్రామాలలో పట్టణంలో వార్డులలో తిరుగుతూ సుడిగాలి పర్యటన భారీ ర్యాలీలతో నిర్వహిస్తున్నారు.ఎమ్మెల్యే అనుచరులు కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు ఆధ్వర్యంలో ఎంపీ ఉత్తంకుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. త్వరలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు కాంగ్రెస్ గూటికి చేరుతున్నట్లు పట్టణంలో జోరుగా చర్చ సాగుతుంది.ఒక పక్క ముఖ్యమంత్రి కేసీఆర్ హుజూర్‌నగర్‌లో పర్యటిస్తుండగా మరొక పక్క అదే నియోజక వర్గంలోని నేరేడుచర్ల బీఆర్ఎస్ జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి ఎంపీసమక్షంలో పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.నర్సయ్యతో పాటు వారి అనుచరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు.ఇంకా కోదాడ మండలంలో అనేక గ్రామాల సర్పంచులు,వార్డు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు చర్చలు సాగుతున్నాయి. ఎల్లప్పుడూ ఎమ్మెల్యే వెంబడి ఉండే అనుచరులు ఒక్కసారిగా పార్టీ మారడం పట్టణంలో పెద్ద చర్చనీయాంశంగా మారింది.

కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపునకు కృషిచేయాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి నుండి బూతుల్లో ఇంటింటికి తిరిగి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలకు వివరించాలని కోరారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బండమీది మల్లేశం, కోరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, నాయకులు ఉడుగు మల్లేశ్‌గౌడ్, వెంకటేశ్‌యాదవ్, ఉడుగు రమేశ్‌గౌడ్, కానుగు బాలరాజు, కట్కూరి కిరణ్‌గౌడ్, తడక అమర్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, బొంగు మల్లేశ్‌గౌడ్, కానుగుల వెంకటయ్య, ఉప్కాగుల శ్రీశైలం, కొయ్యడ శేఖర్‌గౌడ్, అబ్దుల్లా, వల్లందాసు సతీశ్, బొంగు నాగేశ్, ఎమ్‌డి.ఖలీల్, చింతల మహిపాల్‌రెడ్డి, రావుల ముత్యాలు, గోశిక రవి, రాజారత్నం పాల్గొన్నారు.

పద్మశాలి , అనుబంధ సంఘాల నుంచి 200 మంది చేరిక



నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ నుండి పద్మశాలి చేనేత కార్మిక సంఘం,పవర్ లూంస్ సంఘం,హ్యాండ్ లూంస్ సంఘం,యువజన సంఘం నాయకులు 200 మంది కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారికికండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గం పద్మశాలిలు రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. మహిళా సంఘం నాయకులు అర్బన్ కాలనీ అధ్యక్షులు అమృతం ఆంజనేయులు,గౌరవాధ్యక్షులు బడుగు నర్సిమ్మ,యువజన సంఘం అధ్యక్షులు గుజ్జ లింగం, కోట నరేందర్,పెంట నరహరి,గుర్రం వెంకటేష్,పెండెం సోమయ్య,గుర్రం సురేష్,సామల పోశయ్య,కోట బిక్షపతి,సామల శ్రీనివాస్,బింగి నరహరి,నక్క విఠల్,బోమ్మ బాలరాజు, బిట్ల స్వరూప,అమృతం అంబిక,కోండ హరిత పాల్గొన్నారు.

నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ శాసన సభకు జరుగనున్న సాధారణ ఎన్నికలలో బాగంగా నామినేషన్ ప్రక్రియ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అర్.వి కర్ణన్ సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ నల్గొండ అర్డిఓ కార్యాలయం లో నల్గొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం సందర్శించారు.నవంబర్ 3 నుండి నామినేషన్ ల స్వీకరణకు సంబందించి రిటర్నింగ్ అధికారి కి సూచనలు చేశారు.రిటర్నింగ్ అధికారి కార్యాలయం లో అకౌంటింగ్ టీమ్,వివిటి, సి.విజిల్,హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు.రిటర్నింగ్ అధికారి గది లో సిసి కెమెరా ఏర్పాటు చేయాలని,నామినేషన్ సమయం రికార్డ్ చేయాలని అన్నారు.నామినేషన్ సందర్భంగా 100 మీ.ల పరిధి మార్కింగ్ చేసి నామినేషన్ వేసేందుకు అభ్యర్థి ,ప్రతి పాదకులు,వాహనాల ను ఎన్నికల నిబంధనల మేరకు అనుమతించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ తో పాటు రిటర్నింగ్ అధికారి రవి,తహశీల్దార్ రవి, టూ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీని వీడి మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అధిక మెజార్టీతో గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, ఆలంపల్లి ధనయ్య, బచ్చనబోయిన యాదయ్య, శ్రీను ,రామాచారి, ద్రోణాచారి జంగయ్య, ఆంజనేయులు పార్టీలో చేరారు.

బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్

నవతెలంగాణ-పెద్దవూర

బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ అన్నారు. మంగళవారం పెద్దవూర మండలంలోని తుంగతుర్తి, రామన్నగూడెం, రామన్నగూడెంతండా, పొట్టేవాని తండా, నాయినావాని గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన నోముల భగత్ కు మంగళ హారతులతో, డప్పు చప్పుళ్లతో కోలాటాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జి రామచంద్రనాయక్,జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి,కర్ణ బ్రహ్మ రెడ్డి, జటవత్ రవి నాయక్, కూరాకుల అంతయ్య, గజ్జల లింగారెడ్డి, హాలియా మార్కెట్ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య, రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు భషీర్,మండల ప్రధాన కార్యదర్శి ముని రెడ్డి, అబ్బాస్, స్థానిక సర్పంచ్



మెండే విష్ణుప్రియ, యూత్ అధ్యక్షుడు మెండే సైదులు, సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు పొదిలా శ్రీనివాస్, రాజేష్ , కిషన్ నాయక్, రవి నాయక్, బంజారా సంఘం అధ్యక్షుడు శివాజీ నాయక్, తరి పెద్దులు, మండల మహిళా అధ్యక్షురాలు మాధవి బాలకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

'నాడు చిరుమర్తిని గెలిపించా.. నేడు వీరేశంను గెలిపిస్తా'



- స్వాగత ర్యాలీలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్

నవతెలంగాణ-నకిరేకల్

'నేను మాట్లాడే దానిలో అబద్ధం లేదు. దేవుని గుళ్లో తడి బట్టలతో ప్రమాణం చేస్తా, నాడు చిరుమర్తి లింగయ్యను గెలిపించింది నేనే, ఇప్పుడు వేముల వీరేశంను గెలిపిస్తాను' అని శాసనమండలి మాజీ డిప్యూటీ చెర్మెన్ నేతి విద్యాసాగర్ పేర్కొన్నారు. నేతి విద్యాసాగర్, ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు దంపతులు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో చేరి మంగళవారం నకిరేకల్ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా స్వాగత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో 40 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ఏ కార్యకర్తనూ ఇబ్బంది పెట్టలేదు. రెండుసార్లు ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులకు డిపాజిట్లు దక్కలేదు. నాడు చిరుమర్తి లింగయ్యకు టికెట్ కావాలంటే నేతి విద్యాసాగర్‌ను ఒప్పించాలని రాజశేఖర్ రెడ్డి కోమటిరెడ్డి బ్రదర్స్‌తో చెప్పడంతో వారు నా దగ్గరకు వచ్చి ఒప్పుకోవాలని అడిగారు. మనోడే కదా అని చిరుమర్తికి టికెట్ ఇవ్వమని చెప్పాను. నేను చెప్పే ఈ విషయంలో ఎలాంటి తప్పు ఉన్నా దేవునిపై ప్రమాణం చేస్తా. ఆరోజు నేను తీసుకొచ్చి మద్దతు ఇచ్చి ఎమ్మెల్యే చేశాను. చేసిన తప్పును సరిదిద్దుకునేలా రానున్న ఎన్నికల్లో వేముల వీరేశమును గెలిపిస్తానన్నారు. నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ ఎన్నో కేసులు, ఎన్నో ఉద్యమాలు చేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను బతికించిన నాయకుడు సాగర్ అన్న అన్నారు. ప్రజా ప్రతినిధులకు చట్టసభలు అంటే గౌరవం ఉండాలన్నారు. నేను మాట్లాడడం తలుచుకుంటే నీకంటే ఎక్కువ మాట్లాడతా నన్నారు. పదేపదే ఈ కేసులు ఆ కేసులని మాట్లాడుతున్నావ్. ఎక్కడైనా ఈ కేసులో నా పేరు ఉంటే పోటీ నుండి తప్పుకుంటానని సవాల్ విసిరారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. నకిరేకల్ ఎంపీపీ దంపతులు బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పరుష పదజాలంతో దుర్భసలాడారు. ఈ స్వాగత ర్యాలీలో కట్టంగూరు ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం, డీసీసీ ప్రధాన కార్యదర్శి యాస కరుణాకర్ రెడ్డి, కేతపల్లి పీఏసీఎస్ చైర్మెన్ బొళ్ళ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలో అంతా అవినీతే

ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అంతా అవినీతి జరుగుతుందని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చందంపల్లి, గొల్లగూడెం, నెల్లిబండ గ్రామాలలో ప్రజా ఆశీర్వాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు ఉపాధి, ఇండ్లు, కాలువల ద్వారా వ్యవసాయానికి ప్రాజెక్టుల ద్వారా నీరు లభించాయని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. ప్రస్తుతం బీ ఆర్ ఎస్ అవినీతి కుంభకోణంలో మునిగిపోయి ఉందని, కాంగ్రెస్ పార్టీ సంక్షేమం వైపు ఉందని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అన్ని బీ ఆర్ ఎస్ నాయకులకు మాత్రమే అందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ సభలో సోనియా గాంధీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం డిసిసి ప్రధాన కార్యదర్శి యాస కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నూకల రఘునందన్ రెడ్డి, ముసుకు పాపమ్మ పుల్లయ్య, నాయకులు యానాల శేఖర్ రెడ్డి, గాధగోని కొండయ్య, బుడిగే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేముల వీరేశంను గెలిపించండి

చిట్యాలటౌన్:నకిరేకల్ శాసనసభ్యునిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత మంగళవారం మొదటిసారిగా ఆయన హైదరాబాదు నుండి నకిరేకల్ వెళుతూ చిట్యాలలో కనకదుర్గ దేవి ఆలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, దుబ్బాక వెంకటరెడ్డి, కాటం వెంకటేశం, జడల చిన్న మల్లయ్య గుడిపాటి లక్ష్మీ నరసింహ, ఎద్దులపురి కృష్ణ, జంపాల వెంకన్న, జిట్ట స్వామి, శంకర్ పాల్గొన్నారు.

నాటి నేటి రాజకీయ విశ్లేషణ

నవతెలంగాణ-తిరుమలగిరి

1952-1970 వరకు భారతదేశం దాదాపుగా గ్రామీణ భారతం మొదట సాధారణ ఎన్నికల నుండి 1970 వరకు ఈ దేశంలో స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారు, భూస్వాములు, పెట్టుబడిదారులు రాజకీయాలలో పాల్గొన్నారు.సామాన్య ప్రజలకు ఓటు పైన పూర్తి అవగాహన లేదు. గ్రామాలలో భూస్వాములు, పెట్టుబడిదారులు, పటేల్,పట్వారి వ్యవస్థ ఎటు చెబితే అటు ఓటు వేసేవారు. దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు తప్ప ప్రాంతీయ పార్టీలు లేవు. అగ్రవర్ణాల వారు మాత్రమే పోటీలో పాల్గొనేవారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ అతి తక్కువ పాల్గొనేవారు.

1970-2000 వరకు..

దేశ రాజకీయాలలో ప్రాంతీయ పార్టీలు విపరీతంగా వచ్చాయి. మొదటగా 1965లో తమిళనాడులో ప్రారంభమై యూపీ, బీహార్, పంజాబ్, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్ దేశమంతా వ్యాపించాయి. ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీలు పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర దేశంలోని ప్రతి రాష్ట్రంలో ఘననీయ శక్తిగా ఎదిగింది. జనతా పార్టీ, బీజేపీ వీటితో పాటుగా కాంగ్రెస్ అనేక రాష్ట్రాల్లో చీలిపోయి ప్రాంతీయ పార్టీలుగా కొత్త పేరుతో ముందుకొచ్చాయి. ముఖ్యంగా



చెప్పాలంటే 1982లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీ రామారావు ఆ ద్వారా ఆయన లో తెలుగుదేశం పుట్టి దేశ రాజకీయాల్లో వినూత్నమైన మార్పు తీసుకువచ్చి 1983లో ప్రాంతీయ పార్టీ రాష్ట్రంలో పదవిలోకి వచ్చింది.1993లో ఆనాటి ఎన్నికల కమిషనర్ టీఎన్ శేషన్ దేశ రాజకీయాల్లో విప్లవాత్మకమైనమార్పులు తీసుకొచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు, బీహార్, యూపీలాంటి రాష్ట్రాలలో బీసీ నాయకత్వం, ఎస్సీ నాయకత్వం, ఎస్టీ, మైనార్టీలు రాజకీయాల్లోకి రావడం ప్రతి ఒక్క బీసీ బిడ్డ, ఎస్సీ బిడ్డ, ఎస్టీ బిడ్డ, మైనార్టీ బిడ్డ, గ్రామీణ భారతదేశంలోని చొచ్చుకొని పోయి ఎన్నికల పైన పూర్తి అవగాహన కలగడం,సినీ తారలు ఎన్నికల్లో పాల్గొనడం, వ్యాపారవేత్తలు పాల్గొనడం చదువుకున్న యువత ఎక్కువగా రాజకీయాల్లోకి రావడం ప్రారంభమై ప్రజాస్వామ్యబద్ధమైన పాలన ఈ మధ్యకాలంలో ఎక్కువగా అన్ని రాష్ట్రాల వ్యాపించి జాతీయ పార్టీల యొక్క ఉనికి కూలిపోయింది శీఘ్రంగా రాష్ట్రాల అభివృద్ధి ప్రాంతీయ పార్టీల స్వభావం జాతీయ పార్టీల వెనుకబాటుతనం ఈ మధ్యకాలంలో ఎక్కువగా కనబడుతుంది.ఇది 1970 నుంచి 2000 వరకు వచ్చిన మార్పుగా భావించవచ్చు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
బుధవారం | నవంబర్ 01, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దండు మల్కాపురం మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, ప్రస్తుత వార్డు సభ్యులు ఈడ్గుదుల విజయ్ కుమార్ యాదవ్,దేప శ్యాంసుందర్ ముదిరాజ్,గంగాధరి గణేష్ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు రాజీనామా చేసి చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో దండు మల్కాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్, అత్తాపురం భూపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,రామస్వామి లచ్చిరెడ్డి,స్వామి గౌడ్,మహంకాళి రాజేష్ ఖన్నా, మైసయ్య,చేపూరి మహేష్,చిలుకూరి మల్లారెడ్డి, మల్కాజిగిరి నరసింహ,ఎస్కే ముస్తఫా, సలీం,సోమ రవీందర్ రెడ్డి,భూపాల్ రెడ్డి,జంగయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాను ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

అభివృద్ధి చేశానుమరొకసారి ఆశీర్వదించండి భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు మంగళవారం జలాల్పురం మెహెర్ నగర్ ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతో ముఖాముఖి కలిసి వారి సమస్యలను తెలుసుకుని సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు భువనగిరి నియోజకవర్గంలో పోచంపల్లికి ఎక్కువ నిధులు కేటాయించి అన్ని గ్రామాలలోసిసి రోడ్లు డ్రైనేజీ మౌలిక వసతులు కల్పించి పోచంపల్లి పట్టణమునుఎంతో అభివృద్ధి చేశామన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రం తో పాటు మండలం గ్రామాలు ఎంతో అభివృద్ధికి నోచుకున్నాయన్నారు ప్రజలకు ఏ రాష్ట్రంలో అమలు చేయలేని సంక్షేమ పథకాలు వికలాంగుల పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు వితంతు పెన్షన్లు వితంతు పెన్షన్లు చేనేత త్రిఫ్టు పథకం చేనేత బంధు భీమ.మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు పేద కుటుంబం లో పుట్టిన ఆడబిడ్డ పెళ్లి చేయాలంటే తల్లిదండ్రులు ఎంతో ఇబ్బంది పడుతున్న తరుణంలో కళ్యాణ లక్ష్మీ పథకము పేదలకు గొప్ప వరం లాంటిది ఉన్నారు అనారోగ్యం బారిన పడి ఆసుపత్రి చూయించుకోలేని పేదలకుసీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్ఓసి ద్వారా



మెరుగైన వైద్యం అందించి ప్రాణాలను కాపాడిన పరిస్థితి కనుముకుల నుండి 20 మంది నాయకులు మెహెర్ నగర్ జలాల్పురం నుండి సుమారు 20 మంది ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారుఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి తడక రమేష్ సర్పంచ్ రజిత మల్లారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

ఆ పార్టీలను నమ్మితే అగమే



- ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత

నవతెలంగాణ-బొమ్మలరామారం

కాంగ్రెస్ , బీజేపీ నాయకుల మాటలు నమ్మితే ఆగం కావడం తప్ప మిగిలేది ఏమీ ఉండదని బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు .సిద్దిపేట ఎంపీ దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై దౌల్తాబాద్ మండలం సిరిపురం గ్రామంలో జరిగిన దాడి హేయమైన, దుర్మార్గమైన చర్య అని ఆలేరు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పిల్లిగుండ్ల తండా, చౌదరపల్లి ,మాచనపల్లి, నాయకుని తండా, తిమ్మాపురం, బోయినపల్లి మునీరాబాద్ ,ప్యారవరం, సోలిపేట, చీకటిమామిడి, మర్యాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హత్య రాజకీయాలకు తెరలేపిందన్నారు. ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ వాళ్లు గెలవాలని ఇలాంటి ఘటనలు పాల్పడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌడీయిజం చేస్తారని అనుకున్నాం కానీ అత్యలు కూడా చేస్తారని అనుకోలేదన్నారు. దేవుడి దయతో కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రాణాలతో బయటపడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి హత్యా రాజకీయాలకు తెర లేపడం కాంగ్రెస్ పార్టీకి మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి ఘటనలు పాల్పడితే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రౌడీయిజం దాడులు దుమ్ములు జరిగేవని హైదరాబాదులో ఎప్పుడు కర్ఫ్యూవతరణ వారణం ఉండేదని తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పూర్తి భద్రత కల్పిస్తూ పరిపాలన సాగిందన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కర్ఫ్యూ వాతావరణమే ఏర్పడుతుందని విమర్శించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని వచ్చే ఎన్నికల్లో ఆలేరులో రాష్ట్రంలో టిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా మా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, సింగల్ విండో చైర్మన్ బాల నరసింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సత్యనారాయణ, సెక్రటరీ జనరల్ లక్ష్మారెడ్డి, గూడసింహారెడ్డి, పోచం రెడ్డి, సర్పంచులు మచ్చ వసంత శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, గణేష్, నాయకులు మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వేముల వీరేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట



అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఆ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని నీర్నేముల గ్రామంలో నిర్వహించిన పార్టీ స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వేముల వీరేశం గెలుపుతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని వారు ఆశా భావం వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 సీట్లకు 12 సీట్లు మన పార్టీ గెలవబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జినుకల ప్రభాకర్, రామన్నపేట పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గాదె శోభారాణి, నాయకులు పున్న రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నవీన్ కుమార్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి స్వామి, ఉపాధ్యక్షులు ఓర్సు తిరుమలయ్య, అఖిలభారత వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలకుంట్ల రాజు, ఆవుల మురళి, నోముల కృష్ణ, గంగుల వెంకట్ రెడ్డి, గంగుల రాంరెడ్డి, వార్డు సభ్యులు నోముల ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



నవతెలంగాణ- తుర్కపల్లి

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ఓర్వలేక, ప్రచారంలో ముందస్తుగా ఉన్నారని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి చేయడం దుర్మార్గపు చర్యన్నారు. దాడికి పాల్పడిన వారికి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ సేవాలాల్ సంఘం అధ్యక్షుడు భూక్యా రవి నాయక్, మాజీ ఎంపీపీలు బోరెడ్డి రాంరెడ్డి, బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఏసబోయిన రాజయ్య, ఏఎంసీ డైరెక్టర్లు గుంటి శ్రీశైలం, వెంకటేశం, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయక్ ,నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య సమక్షంలో చేరికలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్



టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల.ఐలయ్య సమక్షంలో,తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమకారులు సుంకరి.ప్రదీప్ గౌడ్ అధ్వర్యంలో జూకంటి.శ్రీలత ,సుంకరి.నవీన్ కుమార్ గౌడ్,కొండ.కిషోర్, యెన్నం.శ్రీకాంత్, ఎండి.అనిఫ్, కనికరం.వాసు,రమేష్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఐలయ్య ఖండాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరాజు, ఎంఎస్. విజయకుమార్ ,ఎస్. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా మిషన్ హై స్కూల్లో ఉచిత దంత వైద్య పరీక్షలు

నవతెలంగాణ- భువనగిరి రూరల్

జిల్లా కేంద్రంలో ఇండియా మిషన్ హైస్కూల్లో మంగళవారం చావ ఫౌండేషన్, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ ఆర్ కె హాస్పిటల్ సంయుక్తంగా ఉచిత దయతో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆర్ కె హాస్పిటల్ దంత వైద్యులు డాక్టర్ ఆశ్లేష స్కూల్ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు దంత వైద్య



పరీక్షలు నిర్వహించారు. సేవలు అందించిన ఇన్నర్ వీల్ క్లబ్, ఆర్కే హాస్పిటల్ సిబ్బందిని పాఠశాల కరస్పాండెంట్ రేవా ఎస్ జూడ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ జయశ్రీ, ఎక్స్ ప్రెసిడెంట్ ఈ లావణ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జార్జి బే సేఫ్, ఉపాధ్యాయులు ఆర్ కె హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా పేరబోయిన మహేందర్



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

ఏఐవైఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా యాదగిరి గుట్ట పట్టణ పరిధి లోని కొత్త గుండ్లపల్లికి చెందిన పేరబోయిన మహేందర్ ఎన్నికయ్యారు. ఆ సంఘం రెండవ మహాసభలు హైదరాబాదులోని హిమాయత్ నగర్ (తేరపంత్ భవన్) లోరెండు రోజులు జరిగాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలో యువకులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను గుర్తించి భవిష్యత్ కార్యాచరణగా ఎనిమిది తీర్మానాలు చేసినట్టు తెలిపారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-రాజాపేట

పోలీసుశాఖ – రాచకొండ కమిషనరేట్ పరిధిలోని, రాజపేట పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాగృతి పోలీసు కళా బృందం చేత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. నేమిల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మైసయ్య గారు, హెడ్ కానిస్టేబుల్ యాదయ్య ,కానిస్టేబుళ్లు శ్రీధర్ రెడ్డి, ప్రేమ్ కుమార్,కళాకారుడు కృష్ణ, ఉపాధ్యాయులు భారతి ,ప్రసన్నకుమారి, మల్లేశం, అసీనుద్దీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

మలిరెడ్డి సాంబిరెడ్డికి మాతృవియోగం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిగూడెంకి చెందిన టీడీపీ మండల అధ్యక్షుడు మలిరెడ్డి సాంబిరెడ్డి తల్లి మల్లిరెడ్డి అన్నపూర్ణమ్మ సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నపూర్ణమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ , కౌన్సిలర్ సునీత రమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి.వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల.సంపత్, ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
బుధవారం | నవంబర్ 01,2023 | www.navatelangana.com

టీడీపీ ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయునికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు ఆధ్వర్యంలో రంగా థియేటర్ సెంటర్, ఖమ్మం క్రాస్‌రోడ్డు, ఎన్టీఆర్ చౌరస్తాలో సంఘీభావ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్, నల్లగొండ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండు నాగేశ్వర్‌రావు, మండడపు గద్దె మురళి, శ్రీనివాసరావు,మైకు నాగులు, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి ఎస్‌కె.మస్తాన్, నెల్లూరు రవి, బూర మల్లయ్య, చింతల కొండలు ఉల్లెందుల శ్రీనుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ ,ట్రావెల్స్ రమేష్, తిరుమలగోవిందు, మోహన్‌రావు, కోదాటి లక్ష్మీనారాయణ,నెల్లూరు విజయ్, వేములపుల్లారావు, మహేష్, ఉమా, జనార్దన్ రెడ్డి, తుమ్మల రామచంద్రరావు, నరేష్, జగన్ కొల్లు క్షత్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

మండలఅభివృద్ధిని మరిచిన బీఆర్‌ఎస్‌ను ఓడించండి



• సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

పదేండ్ల పాలనలో భువనగిరి మండల అభివృద్ధిని మరిచిన బీఆర్‌ఎస్‌ను ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగిరెడ్డిపల్లి ,నందనం మధ్యన, అనాజిపురం ,రాయపహడు మధ్యన కాలువలు చాలా ప్రమాదంగా ఉన్నాయన్నారు. వాటిపైన బ్రిడ్జిలు ఎందుకు నిర్మాణం చేయలేదన్నారు. అభివృద్ధి అంటే వేసిన సీసీ రోడ్లమీద సీసీ రోడ్లు వేయడం, ఉన్న మోరీలను తీసి కొత్త మోరీలను నిర్మించడం కాదనారు. గ్రామపంచాయతీలను మొత్తం కూడా నిధులు కోతవిదించి అభివృద్ధి మరిచారని ఒక్కొక్క సర్పంచి లక్షలాది రూపాయల అప్పులు చేసి గ్రామంలో అభివృద్ధికి ఖర్చు పెట్టి ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. వారందరికీ వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేశం, సిలువేరి ఎల్లయ్య, ఎల్లంల వెంకటేష్, మోట ఎల్లయ్య, జిట్టా అంజిరెడ్డి, కొండపురం యాదగిరిపాల్గొన్నారు.

గడపగడపకు ఆరు గ్యారంటీలపై ప్రచారం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బీఆర్‌ఎస్ పార్టీపై ప్రజలు నమ్మకం పోయిందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై ఇంటింటి ప్రచారం చేశారు.గత ఎన్నికల్లో కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తులో పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON,BLE CIVIL SENIOR CIVIL JUDGE : AT:NALGONDA
E.P.NO. 14 OF 2022

Between:
Votiti Raja Mohan Prasad R/by His.G.P.A.Holder D.Sriramulu ...Decree Holder
AND
Marneni Jojaiah @Bangi Jojalah & Others ....Judgment Debtors
To
1) Marneni Jojaiah @ Bangi Jojaiah a S/o Thamsaiah Aged 91years,
2) Marneni Thamasaiah S/o Jojalah Aged 59 years,
3) Kurpati Klemintia W/o Paseal Aged 27 years,
4) Kurapati Sagar S/o Paseal Aged 27 years,
5) Markeni Ajeelamma W/o Late Jwanes@Jornisu Aged 54 years,
6) Marneni Praveen Kumar S/o Late Jawanes @Jornisu Aged 30 years,
7) Marneni Bala Pavan Kumar S/o Late Jwanes @Jornisu Aged 30 years,
8) Marneni Praaksh @Prakash Rao S/o Jojaiah Aged 54 years,
9) Marneni Alexander S/o Jojaiah Aged 49 years,
All are R/o Kammagudem H/o Mungode (V) &(M) nalgonda Dist.

The above named Decree Holder filed the above execution petition for execution of sale deed in favour of the decree holder on behalf of the Judgement Debtor and the said matter stands posted on 15/11/2023 for appearance Hence you all are hereby directed to appear before the Hon'ble Court along with required document either in person or through advocate on 15/11/2023, otherwise the matter will be decided accordingly.

By order of the Court.
T.CHANDRASHEKAR REDDY
Advocate, Nalgonda
Cell. No. 9848275244

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT: NALGONDA
O.S.NO.134 OF 2012

BETWEEN:-
Gadari Buchi Ramulu ...Plaintiff.
And
Gadari Laxmamma @ Lachamma & others. ...Defendants.
To,
D18. **Kukuntla Bixam** S/o Late Lingaiah, Aged: 75 years, Occ: Retired Govt. Employee, R/o Cheru vugattu village of Narketpally Mandal, Nalgonda District.
D19.**Kukuntla Narasimha** S/o Bixam, Aged: 49 years, Occ: Teacher, R/o.Cheruvugattu village of Narketpally Mandal, Nalgonda District.
D20.**Peram Sugunamma** W/o Ramaswamy, Aged: 47 years, Occ: House wife,R/o. S.C. colony, She shammagudem near, Alligudem, Thipparthy Mandal, Nalgonda Dist.
D21.**Kukuntla Ramesh** S/o Bixam, Aged: 45 years, Occ: layer, R/o Cheruvugattu village of Narketpally Mandal, Nalgonda District.

Take notice that the Petitioner have filed the above suit for partition and separate possession of the plaint "A" and "B" schedule properties against you and others Defendants, till the final disposal of the suit and the said case is posted to 20-11-2023 for call with IAs.

Hence, you are hereby directed to appear in person or through an Advocate before the court on 20-11-2023 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

// BY ORDER OF THE COURT//
NUKALA NARASIMHA REDDY
NUKALA SANDHYA RANI
Advocates,Nalgonda.
Cell:9440335523.
Nalgonda
Date:31.10.2023.

NOTICE
IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL FAMILY COURT (MACT) AT : NALGONDA
I.A.No.446 OF 2021
IN
O.P.No.86 OF 2021

Between:
Kommu Vijay Kumar .....Claimants
AND
Janagam Swamy & Onothers .....Respondents
To,
R3.Gajji Yadagiri S/o.Jangaiah, Age:36 years,Occ: Business.
R4. Gajji Swapna W/o. Yadagiri, Age:Major,Occ:House hold.
Both are R/o.H.No.3-116-13, Janagam (V) Narayanapur (M) Yadadri Bhongir Dist.
(Owner of Her Glamour Motor Cycle bearing No.TS-30-0922)

Take notice that the above named Claimant/s filed the above case for grant of compensation against you and the said case is posted to 13.11.2023 for your appearance.

Therefore,you both are hereby informed to be present on at 10.30 a.m.,in person or through Pleader before the above said court,failing which the matter will be decided against your absence.

// BY ORDER OF THE COURT//
PADAM SREENAIAH
R.BHUPAL REDDY
Advocate,Nalgonda.
Cell:9440442482.
Nalgonda
Date:31.10.2023.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT: NALGONDA
H.M.O.P.183 OF 2022

Between:
Yakalapu Parvathamma .....Petitioner
AND
Yakalapu Pandu .....Respondent
To,
Yakalapu Pandu S/o.Maisaiah, Aged:41 years,Occ:Lorry driver R/o.G.Yadavally Village of Kanagal Mandal,Nalgonda District.

Take notice that the petitioner has filed the above divorce petition to dissolve her marriage with the Respondent. The said case is posted to 21.11.2023 for your appearance.

Hence,you are hereby directed to appear in person or through an Advocate before the court on 21.11.2023 at 10.30 A.M., without fail failing which the matter will be decided against you as per law.

// BY ORDER OF THE COURT//
JANIGALA RAMULU
Advocate,Nalgonda.
Cell:9441009689.
Nalgonda
Date:31.10.2023.

రాష్ట్రంలో బీఆర్‌ఎస్ కనుమరుగు కావడం ఖాయం

నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయమని బీజేపీ మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఎన్‌హెచ్ 9 హోటల్‌లో బీజేపీ మున్సిపాలిటీ, మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షంగౌడ్ మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి డిపాజిట్ రాకుండా చిత్తుచిత్తుగా ఓడించేందుకే ఆ పార్టీ నాయకులే సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ అప్పులపాలు చేసి భ్రష్టుపట్టించిందని విమర్శించారు. బీజేపీ నుండి వెళ్లిపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వెంట ఒక్క బీజేపీ కార్యకర్త వెళ్లలేదన్నారు. బీజేపీ కార్యకర్తలను ఎవరూ కొనలేరన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ యువత బీజేపీ వైపు చూస్తుందన్నారు. నేడు మునుగోడు బీజేపీ అభ్యర్థిని అధిష్టానం ప్రకటిస్తుందన్నారు. మునుగోడు గడ్డపై బీజేపీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ఉడుగు వెంకటేశంగౌడ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, సర్పంచ్‌లు బాతరాజు సత్యం, కాయితి రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ మునగాల తిరుపతిరెడ్డి, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, పాలకుర్ల జంగయ్యగౌడ్, ఆలె చిరంజీవి పాల్గొన్నారు.



అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించొద్దు

నవతెలంగాణ-రామన్నపేట

ఎలాంటి అనుమతులు లేకుండా వాహనాలు వినియోగించడం, ఎన్నికల సభలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహించవద్దని స్థానిక తహసిల్దార్ సి.లాల్ బహదూర్ తెలిపారు. మంగళవారం నవ తెలంగాణతో ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే మతపరమైన పోస్టింగులు గాని, రెచ్చగొట్టే ప్రకటనలు కానీ చేయవద్దన్నారు. ప్రయాణాలు చేసేవారు పరిమితికి మించి నగదు కానీ, నగలు కానీ వెంట తీసుకువెళ్లొద్దని, ఇబ్బందులకు గురికావద్దని ఆయన సూచించారు. శాంతియుతంగా, స్వచ్ఛందంగా, పూర్తి స్వేచ్ఛతో ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. డబ్బుకు, మద్యానికి ఆశ పడవద్దని, ఒకరి ఓటు మరొకరు వేసి ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దని ఆయన తెలిపారు. ఓటు నమోదులో తప్పుడు సమాచారం ఇస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 31 ప్రకారం శిక్షార్హులు అవుతారన్నారు.

మొత్తం ఓటర్లు 42,873: మండలంలోని 24 గ్రామాలలో మొత్తం ఓటర్లు 42,873, పురుషులు 21, 762, మహిళలు 21,111 ఉన్నారు. 59 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని, ప్రతి పోలింగ్ స్టేషన్ ను పరిశీలించి, అన్ని ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నామన్నారు. నూతనంగా 1360 ఓటర్లు నమోదు అయ్యారని తహసిల్దార్ తెలిపారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సందర్భంగా సూచించారు.

రైతులపై కాంగ్రెస్‌కు ప్రేమ లేదు

నవతెలంగాణ-భువనగిరి

రైతు బంధు పథకంపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేసి రైతులకు రైతుబంధు రాకుండా చేసిందని బీఆర్‌ఎస్‌జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి విమర్శిం చారు మంగళవారం స్థానిక పార్టీ కార్యాల యంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ రాష్ట్ర నాయకులు చింతల్ ఎంకటేశ్వర్ రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు 2014 ముందు రైతు ఆత్మహత్యలు ఎలా ఉన్నాయి తెలంగాణ వచ్చిన తర్వాత సాగు తాగునీటి ప్రాజెక్టులు పూర్తయి రైతులు ఆత్మహత్యలు పూర్తిగా తగ్గిపోయాయన్నారు.పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మూడు గంటల విద్యుత్ చాలు అని అంతకంటే రైతులకు అవ సరం లేదని అంటున్నారని తెలిపారు. ఉత్తంకుమార్ రెడ్డి రైతు బంధు అవసరం లేదని పేర్కొంటు న్నారని తెలిపారు. కర్ణాటక పిసిసి అధ్యక్షులు డీకే శివకుమార్ తమ రాష్ట్రంలో రైతులకు ఐదుగంటల నిరంతర విద్యుత్ తీస్తున్నామని అంటున్నారన్నారు. తెలంగాణలో 24 గంటల ఉచిత విద్యుత్తు అద్దెని చేసి రైతులను ఆదుకుంటున్నామన్న విషయమే మర్చి పోయారన్నారు కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో నెల రోజుల ముందే సీట్ల కేటాయింపు చేసిన ఏకైక పార్టీ బిఆర్‌ఎస్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో సీట్ల పంపకాలు నేటికీ తేలలేదన్నారు మీరు తెలంగాణ రాష్ట్రాన్ని ఉద్ధరిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వెంటనే ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ చెప్పే మాటలు ప్రజలు చీదరించుకుంటున్నారని తెలిపారు దుబ్బాక టిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ ప్రచారంలో ఉంటే ఒక కార్యకర్త కత్తితో దాడి చేశారని తెలిపారు. మీ ప్రచారం మీరు చూసుకోండని ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేశారు భౌతిక దాడలకు దిగితే సహించేది లేదన్నారు.బీజేపీ వాళ్లు బీసీ లకు ముఖ్య మంత్రి ఇస్తామంటున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగ కార్మికుల డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి



- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో 2023 నవంబర్ 30న జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ రంగాల్లోని కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను, డిమాండ్లను రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని సీఐటీయూజిల్లా వర్క్ షాప్ లో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో తప్పనిసరిగా ఉద్యోగ ,కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వారి న్యాయమైన డిమాండ్లను చేర్చాలని,కార్మికుల కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు హామీ,కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ప్రతి రాజకీయ పార్టీ తమ ఎన్నికల మేని పేస్టో లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కోటి మందికి ప్రయోజనం కలిగే 73 షెడ్యూల్ పరిశ్రమల్లో వేతనాలను పెంచుతామని, బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేస్తామని, రాష్ట్రంలో స్కీం వర్కర్ల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ,పంచాయతీ ఉద్యోగ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించేలా మేనిఫెస్టోలో చేర్చాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు తుర్కపల్లి సురేందర్ ,గొరిగే సోములు జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, సిలివేరు రామకుమారి ,బోడ భాగ్య, సుబ్బారు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు పొట్ట యాదమ్మ ,పోతరాజు జహంగీర్, గాడి శ్రీను ,కొల్లూరు ఆంజనేయులు, గంధమల్ల మాతయ్య, పుప్పాల గణేష్ , గడ్డం వెంకటేష్,మొరిగాడి రమేష్ ,మంచాల మధు, మారయ్య బందెల బిక్షం, జిల్లా నాయకులు తూటి వెంకటేష్ , సంగిరాజు ,గ్యార సురేష్, శివ ,రాము, సుజాత ,వరలక్ష్మి శ్రీలత ,యాదగిరి,మహేష్,నవీన్ పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో దామన్న సుడిగాలి పర్యటన

- పలు కుటుంబాలను కలిసి పలకరింపులు
- దామన్నలో కనిపించిన టికెట్ జోష్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట టికెట్ కోసం మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కొన్ని రోజులుగా హైదరాబాద్, ఢిల్లీ పర్యటనలతో బిజీగా ఉన్న ఆయన సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక రెడ్‌హౌస్ వద్ద నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి గజమాలలు,శాలువాలతో స్వాగతం పలికారు. ప్రధానంగా టికెట్ దామన్నదేనన్న జోష్‌తో కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో చాలా





రోజుల తర్వాత దామోదర్‌రెడ్డి పట్టణానికి రావడంతో నియోజకవర్గంలోని పలు మండలాలు,గ్రామాల నుండి ప్రజాప్రతినిధులు,నాయకులు రెడ్‌హౌజ్‌కు తరలి వచ్చి దామన్నతో ఆత్మీయ ఆలింగనం చేసుకొని ఘనంగా సత్కరించారు. కాగా మంగళవారం ఆర్డీఆర్ పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు.గుండెపోటుతో అకాల మృతి చెందిన కాంగ్రెస్ నాయకులు నామ ప్రవీణ్ నివాసానికి ఆయన చేరుకొని పార్థివదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆయన పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమానికి హాజరయ్యారు. తర్వాత మధ్యాహ్నం ఒక కేసు నిమిత్తమై స్థానిక కోర్టుకు హాజరయ్యారు.అనంతరం ఇక్కడే బార్ అసోసియేషన్ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన జిల్లా నాయకులు చంచల శ్రీనివాస్‌కుమారుడు నిఖిల్ వివాహం సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లి నూతన వధూవరులకు అభినందనలు తెలిపారు. తర్వాత అనారోగ్యంతో మృతి చెందిన డాక్టర్ యూసుఫ్ నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శిరంశెట్టి పప్పి తండ్రిగారైన సీతారాములు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం స్థానిక శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో కాంగ్రెస్ నాయకులు సట్టు వెంకన్న కుమారుడి పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యారు. అదేవిధంగా సూర్యాపేట మండలం కేటీఅన్నారం గ్రామానికి చెందిన కొడిదల గోపాల్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. వేసి సాయంత్రం పట్టణంలోని సాయిగణేష్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చివ్వెంల మండలం సూర్యనాయక్‌తండా గ్రామానికి చెందిన ధారవత్ చందు కుమార్తెను పరామర్శించారు.అదేవిధంగా స్థానిక రామ్మూర్తి హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబును పరామర్శించి ఆయన బాగోగులు గురించి తెలుసుకున్నారు. ఈ విధంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయన ఆప్తులను పలకరిస్తూ సుడిగాలి పర్యటన చేశారు.దామన్న రాకతో కార్యకర్తల్లో హుషారు కనిపించింది. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి,డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయి

- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మోతె

రాష్ట్రంలో కాంగ్రెస్కు అనుకూల పవనాలు ఇస్తున్నాయని నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి జోష్యం చెప్పారు మంగళవారం మండల పరిధిలోని బోడబండ్ల గూడెం గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సిరికొండ మాజీ సింగిల్ విండో చైర్మన్ నూకల మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో తాను కోదాడ నియోజకవర్గం లో పద్మవతి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు కోదాడ నియోజకవర్గంలో ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి ప్రస్తుతం ఎమ్మెల్యే పబ్బము గడువుకున్నారన్నారం కోదాడలో గంజాయి బిజినెస్ కు అడ్డగా మారిందన్నారు ఇసుక మాఫియా మట్టి మాఫియా లిక్కర్ మాఫియా పతి వ్యాపారంలో కమిషన్ల దందా కొనసాగించారు త్వరలో టిఆర్ఎస్కు ప్రజలు చరమగీతం పాడే రోజులు ఆసన్నమయాన్ని విమర్శించారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు మాజీ మార్కెట్ చైర్మన్ మమ్మద్ జానీ ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు మాజీ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంకిరెడ్డి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మైనంపాటి గురవారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.



ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ఎగిరేది గులాబీ జెండానే

- మంత్రి సతీమణి సునీతాజగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేటలో జనరంజక పాలన సాగుతున్నదని.. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల ఆశీర్వాదంతో ముచ్చటగా మూడోసారి గులాబీజెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి సునీతా జగదీశ్‌రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని 14,16 వ వార్డులలో ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలుకరిస్తూ కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని గుర్తించి మరోసారి ఆశీర్వదించాలని కోరారు.రాబోయే రోజుల్లో పారిశ్రామిక హబ్ నెలకొల్పి పదివేల మంది యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జగదీశ్‌రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారని చెప్పారు. సూర్యాపేట అభివృద్ధి విషయంలో 2014 ముందు, ఆ తర్వాత జరిగిన అభివృద్ధిపై ఎవరికి వారే సమీక్షించుకోవాలని కోరారు.

నేరేడుచర్ల,గరిడేపల్లి పీఎస్‌లను సందర్శించిన ఎస్పీ

- ట్రబుల్ మాంగర్స్‌ను బైండోవర్ చేస్తున్నాం
- ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి
- ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-నేరేడుచర్ల,గరిడేపల్లి

నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల పోలీస్‌స్టేషన్లను మంగళవారం ఎస్పీ రాహుల్‌హెగ్డే సందర్శించారు.ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లు,ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహణ, ఆకస్మిక తనిఖీలు, సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా, అక్రమ రవాణా, ప్రలోభాలు నిరోధం అంశాలపై చర్చించి సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు.గత ఎన్నికలలో నేరచరిత్ర కలిగిన వ్యక్తులను, సమస్యలు సృష్టించే వ్యక్తులను బైండోవర్ చేయాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో ఉన్న మండల భౌగోళిక మ్యాప్‌ను, మండలపరిధిలో నమోదవుతున్న నేరాల తీరుతెన్నులు, కేసులు దర్యాప్తు, కేసులుచేధించడాన్ని పరిశీలించారు.అత్యాధునికమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటును పెంచాలని ఆదేశించారు.ఎన్నికల వేళ గ్రామాల్లో అలజడులు జరగకుండా ఎన్నికల నియమావళిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు.ఎన్నికల విధులపై సమీక్షించి సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎన్నికల నియమావళి అమలులో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.



శిక్షణకు హాజరుకాని 23 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

సాధారణ ఎన్నికలు 2023 పురస్కరించుకుని ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మంగళవారం నాడు 23 మంది గైర్హాజరు అయినందున వారికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 3 రోజులలో సంజాయిషీ సమర్పించాలని ఆదేశించారు. అనివార్య కారణాల రీత్యా హాజరు కాని వారికి రేపు బుధవారం నాడు ఉదయం 9.00 గంటలకు శిక్షణా తరగతులకు హాజరు కావడానికి అవకాశం కల్పించారు. రేపు రెండవ రోజు శిక్షణకు హాజరు కాబోయే వారు తప్పనిసరిగా హాజరుకావాలని సూచిస్తూ, ఎవరైనా గైర్హాజరు అయితే ఎన్నికల నియమావళి ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.



జోరుగా సాగుతున్న బీర్ల ఐలయ్య ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలో మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల. ఐలయ్య ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అలేరు మండలం మంతపురి,శర్బనపురం, గోలనుకొండ, తూర్పుగూడెం, కొల్లూరు,మందనపల్లి,టంగుటూరు, శారజిపేట,గ్రామాల్లో బీర్ల ఐలయ్య ప్రచారం జోరుగా సాగుతుంది.కాగా కాంగ్రెస్ పార్టీలో పెద్దఎతున్న చేరికలు జరుగుతున్నాయి. బొమ్మాలరామరం మండలం వాలుతాండ,సీతతాండ నుండి,ఆత్మకురు మండల కేంద్రం రామ్ నగర్ కాలనీ నుండి,గుండల మండలం మరిపడిగా గ్రామల నుండి పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.ప్రచారానికి వచ్చిన బీర్ల ఐలయ్య కు పెద్ద ఎత్తున్న ఘనస్వాగతం పలికారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు,డిక్లరేషన్లు అమలు చేస్తా మన్నారు.రైతులు, కౌలు రైతులకే కాకుండా వ్యవసాయ కూలీలకు కూడా ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యువతకు పెద్దపీట వేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం బీర్ల ఐలయ్య తెలిపారు.



చంద్రబాబుకు బెయిల్ రావడం పట్ల హర్షం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయునికి కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం పట్ల పట్టణంలో ఆ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మండలవ వెంకటేశ్వర్లగౌడ్ ఆధ్వర్యంలో కోదాడ - హుజూర్‌నగర్ ప్రధాన రహదారిపై బాణాసంచా కాల్చి స్వీట్లుపంపిణీ చే సుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కొమ్మగాని వెంకటేశ్వర్లు, ఎం.సైదులు,మాలోతు నాగునాయక్, కీసర నాగయ్య, చల్లా వంశీ ,తమ్మిశెట్టి రాములు,గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ముందస్తు అరెస్టులు చేయడం సరికాదు

నవతెలంగాణ-చింతలపాలెం

ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.ఇంద్రారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగసభ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారన్నారు.అరెస్టయిన వారిలో నరేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సురేందర్ ఉన్నారు.

పాస్టర్ ఫెలోషిప్ పార్టీలకతీతం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పాస్టర్ ఫెలోషిప్ పార్టీలకతీతమని పాస్టర్ ఫెలోషిప్ మండలఅధ్యక్షుడు పేరాల రాజరత్నం అన్నారు.మండలపరిధిలోని దుపహాడ్ గ్రామంలోని ఎల్జేఆర్ బాప్టిస్ట్ చర్చిలో చర్చి పాస్టర్ గంటెపంగు ఇమ్మానియేల్ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫెలోషిప్ యొక్క కార్యాచరణ గురించి చర్చించి, సమాజ శ్రేయస్సు కొరకు, శ్రేష్ఠమైన ప్రభుత్వ ఏర్పాటు కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుగులోతురవినాయక్, ఫెలోషిప్ ఉపాధ్యక్షుడు సునీల్, ప్రధానకార్యదర్శి కిన్నెర ఇమ్మానియేలు, మామిడి క్రిస్టోఫర్, సభ్యులు కొండేటి లాజరు, కోక యేసురత్నం, మీసాల ప్రవీణ్, రాయిలి శేఖర్, మండల పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

పట్టణంలోని చౌరస్తాలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు.ఇందిరాగాంధీ చిత్రపటానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిసోజు నరేష్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, పట్టణఅధ్యక్షులు పేరాల వీరేష్, మైనార్టీ నాయకులు మహ్మద్‌ఆఫీజ్, సర్పంచ్ రామోజీ నాయక్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..

హుజూర్‌నగర్‌టౌన్: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్,సీనియర్ నాయకులు సాములశివారెడ్డి, ఎరగాని నాగన్నగౌడ్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ఎస్‌కె.సైదా, వల్లపుదాసు కృష్ణ, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, బచ్చలకూరి బాబు, జక్కుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రామ్మూర్తి, అజయ్‌కుమార్, యువజన కాంగ్రెస్ సోషల్‌మీడియా కోఆర్డినేటర్ కొండరాజు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, మాచర్ల అనిల్,నరేష్,అబ్దుల్, సిద్ధిక్ ,శ్రీశైలం, శ్రీను, రంగన్న,వెంకన్న,రాములు పాల్గొన్నారు.

బహుజనులంతా ఏకమవ్వాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బహుజనులు అందరూ ఏకం కావాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు భీమపంగు నాగరాజు కోరారు.మండలపరిధిలోని అనంతారం గ్రామంలో బీఎస్పీ సూర్యాపేట నియోజక వర్గ అభ్యర్థి వట్టే జానయ్య ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులు రాజ్యాధికారం సాధించాలనే చైతన్యం ప్రజల్లో రావాలన్నారు. ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా విద్యార్థులను మోసం చేశారన్నారు.సంక్షేమపథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల మహేష్, మామిడి వెంకటేశ్వర్లు, కొత్త శేఖర్, లింగ, మామిడి బాలనర్సింహ, జక్కి సాయి, మామిడి వినయ్, మామిడి అనిల్ పాల్గొన్నారు.

ప్రజాఆశీర్వాద సభ విజయవంతం

- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు
- రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన సభ
- 28 నిమిషాల పాటు కొనసాగిన సీఎం ప్రసంగం



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

నియోజకవర్గ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. నియోజకవర్గంలోని ఏడు మండలాలతో పాటు రెండు మున్సిపాలిటీల నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఆయా గ్రామాల నుండి ఏర్పాటు చేసిన వాహనాల్లో సభా ప్రాంగణానికి చేరుకున్నారు.అనుకున్న సమయం కంటే రెండు గంటలు ఆలస్యంగా సభ ప్రారంభమైంది. ముందుగా మధ్యాహ్నం ఒంటిగంటకు సభ ప్రారంభం కావాల్సి ఉండగా మూడు గంటలకు సీఎం తన ప్రసంగాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 2.48 కి హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడ నుండి సభా ప్రాంగణం వద్దకు 2.57 కి చేరుకున్నారు. మూడు గంటలకు తన ప్రసంగాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి సుమారు 28 నిమిషాల పాటు ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తోపాటు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం గతంలో కాంగ్రెస్ పాలకుల వైఫల్యాలు వంటి అంశాలతో పాటు ఓటు వేసే విషయంలో ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతూ ప్రసంగించారు. ప్రసంగం మధ్యలో పలు సామెతలను వదలడంతో సభా ప్రాంగణం హోరెత్తింది.సభలో ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డితో పాటు సీఎం కేసీఆర్ ప్రసంగించారు. బిఆర్ఎస్ పార్టీ కళాకారులు అలరించిన తెలంగాణ ధూంధాం.. పాటలు పార్టీ కార్యకర్తలను అలరించాయి. ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ నాయకులు. కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

సూర్యాపేటలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట నియోజకవర్గంలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండేనని, గెలిచేది జగదీశ్‌రెడ్డేనని..బీఆర్ఎస్‌ను ఓడించడం ఎవరితరం కాదని ఆ పార్టీ మండల అధ్యక్షులు, వైస్ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ భూక్యాసంజీవ్‌నాయక్ అన్నారు.మంగళవారం చివ్వెంల మండలకేంద్రంలో ఇంటింటికి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకే ఓటేసి జగదీశ్‌రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో జగదీశ్‌రెడ్డి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు జూలకంటి సుధాకర్‌రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు మిర్యాలగోవిందరెడ్డి, అంజిరెడ్డి, ఏర్పుల నగేశ్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మేరిగ ఈదయ్య,బుర్రినవీన్, బొడ్డు విజయ్‌కుమార్, బచ్చలి జ్యోతిబాబు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సునీతామహేందర్ రెడ్డిపై ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి పై ఆరోపణలు మానుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహేందర్ రెడ్డి దంపతులు కుడి చేత్తో సహాయం చేస్తే, ఎడమ చేతికి తెలియదని, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి నియోజకవర్గ ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేశారని గుర్తు చేశారు . కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాలను సేకరించి అవసరాలను అనుగుణంగా సొంత డబ్బు కర్చుబెటి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించరని పేర్కొన్నారు. కొంత మంది నాయకులు మాత్రం ఒక్క రూపాయి ఖర్చు పెట్టి 100 రూపాయలు ఖర్చు చేసినట్లు గా డబ్బా ప్రచారం చేసుకున్నారని పేర్కొన్నారు. రెండు సార్లు కరోనా సోకినా ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి సేవ చేశారని తెలిపారు.నిరాధారమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని 24వ వార్డులో చల్లగురుకుల రఘుబాబు ఆధ్వర్యంలో మహిళలకు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెండ లాల్రాజ్, రంగా శ్యామ్ గౌడ్, నక్కల ఆదినారాయణ, మసూద్ బాబా, బండారు వెంకటేష్, మాటూరి శ్రీధర్, బోయిన బాలయ్య, పిట్టల రాములు, బిల్లా నగేష్, బోయిన రమేష్, అల్లం మల్లేష్, పాల్గొన్నారు.

పట్టణంలో శివాజీ నగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గారి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ , మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్ ఈరపాకనర్సింహ కోళ్ల దుర్గాభవాని గంగాధర్ మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాలియా స్వాతి పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్ట మల్లారెడ్డి బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

సామూహిక చీడపారుడు పీపీఆర్ టీకాల వేసే కార్యక్రమం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని అన్ని గ్రామాలలో నవంబర్ ఒకటో తేదీ నుండి 23వ తేదీ వరకు గొర్రెలకు మేకలకు ఉచిత పారుడు వ్యాధి నిరోధక టీకాలువేయు కార్యక్రమం మండలం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని మండల పశువైద్యాధికారి వేణుగోపాల్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గొర్రెలు, మేకల పెంపకం దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

18న మాదిగల విశ్వరూప మహాసభ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

హైదరాబాదులో ఈ నెల 18న జరిగే ప్రతి మాదిగ వాడనుండి పెద్దఎత్తున తరలివచ్చి మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి తూరుగంటి అంజన్నమాదిగ విజ్ఞప్తి చేశారు.మంగళవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని జమ్మిగడ్డలో డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ ఉప కులాలు సామాజిక,ఆర్థిక ఉపాధిరంగాలలో వెనుకబడిన జాతులకు సామాజిక న్యాయం జరిగే జరిగే విధంగా ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యంగా 30 ఏండ్ల నుండి సామాజిక ఉద్యమాలు నిర్వహిస్తున్నారన్నారు.నవంబర్‌లో జరిగే పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు బిల్లును ప్రవేశపెట్టి చట్టపద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఇన్‌చార్జి ములకలపల్లి రవి, సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింత వినయ్ బాబు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ సీనియర్ నాయకులు గుద్దేటి ఎల్లయ్యమాదిగ, రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరస్వామి ,బోడ శ్రీరాములు, ములకలపల్లి మల్లేష్, మల్లయ్య, ప్రభాకర్, వేల్పుల సుధాకర్, చెరుపల్లి కిరణ్, ములకలపల్లి మధుచింత లింగయ్య, మద్దిమడుగు సైదులు తదితరులు పాల్గొన్నారు.

యువ నాయకునికి కన్నీటి వీడ్కోలు

నవతెలంగాణ-సూర్యాపేట

గుండెపోటుతో హఠాన్మరణం చెందిన కాంగ్రెస్ యువ నాయకులు నామ ప్రవీణ్ అంతిమయాత్రలో పలువురు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.43వ వార్డు కౌన్సిలర్ నామ అరుణ భర్త నామ ప్రవీణ్ (42) భౌతికకాయాన్ని నాయకులు, కార్యకర్తల సందర్శనార్థం మంగళవారం స్థానిక నెహ్రూ నగర్‌లోని వారి నివాసంలో ఉంచారు. అనంతరం అంతిమయాత్ర వారి ఇంటి నుండి ప్రారంభమై వారి స్వగ్రామమైన గాయంవారి గూడెం లోని వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు జరిగాయి. అంతిమయాత్రలో కుటుంబ సభ్యులు,బంధువులు, అభిమానుల రోదనలు మిన్నంటాయి.తన అనుచరుడి అంతిమ శోభాయాత్రలో రమేశ్‌రెడ్డి పాడె పట్టి అన్ని తానై వ్యవహరించి కుటుంబసభ్యులను ఓదార్చారు.వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.



శిలాఫలకాలే.. సిగ్గుపడుతున్నాయ్..!

- నియోజకవర్గంలో కొత్తగా 200లకు పైగా శిలాఫలాకాలు
- మండలంలో పడకేసిన అభివృద్ధి పనులు
- ఏడాదిన్నర దాటినా వేయని సీసీరోడ్లు

నవతెలంగాణ-పెద్దవూర

నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు శిలాఫలకాలకే పరిమితం అవుతున్నాయి. వివిధ పథకాలకు సంబంధించిన పనులు మాత్రం ముందుకు కదలడం లేదు. మరికొన్ని పనులు నిధుల కొరతకు తోడు చేసిన వాటికీ బిల్లులు అందక అసంపూర్తిగా వదిదిలేశారు. పెద్దవూర మండలం బసిరెడ్డి పల్లిలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులు, చింతపల్లిలో అంగన్‌వాడి భవన నిర్మాణం పనులు ఏళ్ళు గడుస్తున్నా పూర్తి కాలేదు. అంతేకాడు వివిధ రకాల నిధులతో మంజూరైన పనులు ముందుకు సాగడం లేదు. నిధుల కొరత వలన చేసిన పనులకు బిల్లులు అందక అసంపూర్తిగా వదిలివేస్తున్న పనులు కొన్ని ఉన్నాయి. ఇప్పుడు ఆ శిలాఫలాకాలే సిగ్గుపడుతున్నాయి.పెద్దవూర మండలంలో పాల్తి తండాలోఎస్డి ఎఫ్ 20 లక్షలతో తండాలో సీసీ రోడ్లు వేయక ప్రజల అవస్థలు పడుతున్నారు. 2022 ఏప్రిల్ నెలలో స్థానిక ఎమ్మెల్యే శిలాఫలకం వేశారు. ఏడాదిన్నర దాటినా ఇంతవరకు కనీసం అక్కడ అభివృద్ధి ఏమి కనపడలేదు. ఇంకా ఇదే గ్రామం లో గత ఆరు రోజులుగా తాగునీళ్ల దొరకడం లేదని మహిళలు చెపుతున్నారు. గతంలో వేసిన పనులు పూర్తి కాలేదు. నియోజకవర్గం లో చాలా గ్రామాల్లో శంఖుస్థాపనలు చేసిన పనులు పూర్తి కాలేదు. కానీ మళ్ళీ పాత జోకర్లే కొత్త వేషాలు వేసుకొని వస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆఘమేఘాలమీద దాదాపు200 లకు పైగా శిలాఫలకాలు గబగబా ఎక్కడ పడితే అక్కడ గ్రామపంచాయితీలలో, మున్సిపాలిటీలలో అభివృద్ధి కార్యక్రమాల పేరుతొ వేశారు. ఎన్నికల కోడ్ ముందు డబ్బులు మంజూరవడం ఏమిటి? అంతలోనే ఎన్నికల కోడ్ రావడం ఏమిటని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. శిలాపలకాలు 1000 రూపాయలు పెడితే శిలాఫలకం వస్తుంది కానీ... కోట్లరూపాయలు ఖర్చుపెట్ట అవసరంలేదు. అభివృద్ధి పనులు కోసం మంజూరయిన డబ్బులు ఎన్నికల కోడ్ ముందు ఎందుకు మంజూరు చేస్తున్నారని, 10 ఏళ్లుగా లేని అభివృద్ధి పనులు ఎన్నికల కోడ్ ముందు గుర్తుకువస్తున్నాయా అంటూ ప్రజలు వాపోతున్నారు. శిలాఫలాకాలు వేసిన వారం 10 రోజులకే ఎన్నికల కోడ్ వచ్చిందని మళ్ళీ గెలిపిస్తే పనులు చేస్తామని చెప్పుకొనుటకు అధికారు పార్టీ నాయకులు మళ్ళీ ముందుకు వస్తున్నారని ప్రతి గ్రామంలో చర్చనీయాంషంగా మారింది. ఎన్నికల కోడ్ వస్తుందని తెలుసు, అయినా శిలాఫలాకాలు వేషారంటే ఇది ఎంత దారుణం ఇదంతా ప్రజలను మోసం చేయడం కాదా అని కూడా చర్చించు కుంటున్నారు.



ఏడాదిన్నర అవుతుంది ఇంత వరకూ రోడ్లు వేయలేదు: వార్డు మెంబర్ పాల్తీ రాందాస్



పాల్తీ తండాలో సీసీ రోడ్లకు శంకుస్థాపన స్థాపన, శిలపలకాలు వేసి ఏడాదిన్నర దాటింది. ఇంతవరకు రోడ్లు వేయలేదు. గ్రామంలో రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాము. వర్షం వస్తే మోకాలు లోతు నీళ్ల ఉంటాయి. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి కానీ ఎలాంటి అభివృద్ధి జరుగలేదు.

అరురోజులుగా మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదు: పాల్తీ కృష్ణ



ఆరు రోజుల నుంచి తాగునీళ్ల రావడం లేదు. నాఇళ్ళుకూడా బాగాలేదు. గృహలక్ష్మి పథకం కింద ఇల్లు, డాబాలు ఉన్నోళ్ళకే ఇచ్చారు. వర్షం వస్తే ఎక్కడ ఇల్లు కూలిపోతుందేమోనని తెలిసిన వాళ్ల ఇంట్లో పడుకుంటున్నాము. డబల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తామని చెప్పారు. మండలం లో ఒక్కటి కూడా లేదు.

గ్రామపంచాయతీకి ఇచ్చినస్థలాన్ని తిరిగి ఇవ్వాలి

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని ఎస్‌బిఐ సమీపంలో 30 సంత్సరాల క్రితం 366 గజాల భూమిని ఉద్యోగ, ఉపాధ్యాయుల అసోసియేషన్ వారు చందాలు వేసుకొని భవనాన్ని నిర్మించుకొనుటకు భూమి కొనుగోలు చేసి బేస్మెంట్ కట్టి ఆర్థిక ఇబ్బందుల వల్ల భవనం పూర్తి చేయలేదు. అదే సమయంలో ఉద్యోగులు అందరూ బదిలీపై వేరే ప్రాంతాలకి వెళ్లడంతో ఆ స్థలాన్ని గ్రంథాలయానికి వాడుకోవాలంటూ నాడు గ్రామపంచాయతీకి అప్పజెప్పడం జరిగిందనీ, ఆ స్థలంలో ఇప్పటివరకు గ్రంథాలయం నిర్మించక పోవడంతో ఇతరులు ఆ స్థలాన్ని ఆక్రమిస్తున్నారు. కాబట్టి ఆ స్థలాన్ని తిరిగి ఉద్యోగ ఉపాధ్యాయ వెల్ఫేర్ అసోసియేషన్‌కి అప్పగించాలని టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నాంపల్లి పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ, ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్ మరియు సంఘ సభ్యులు సీత వెంకటయ్య, నక్క పోతు గిరి, కురుపాటి సతీష్ మొదలైన వారు పాల్గొన్నారు.

గ్రామీణ కాంటా హమాలీ రేట్లు పెంచాలి

నవతెలంగాణ-నకిరేకల్

గ్రామీణ కాంటా హమాలీ కార్మికుల రేట్లు పెంచాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటిపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం నకిరేకల్‌లో కొండ వెంకన్న అధ్యక్షతన జరిగిన గ్రామీణ కాండ అమాలి వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ హమాలీలకు రైస్ మిల్ హమాలి కార్మికులకు చెల్లించే విధంగా రేట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హమాలీ సంఘం అధ్యక్షుడు తాడువాయి రాములు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమల్ల సుధీర్, గ్రామీణ కాంటా మేస్త్రి కొండా వెంకన్న, పందిరి సైదులు, గద్దపాటి లక్ష్మణ్, శ్రీను పాల్గొన్నారు.

హత్యా రాజకీయాలను సహించేది లేదు

నవతెలంగాణ-చండూరు

తెలంగాణలో హత్యా రాజకీయాలను సహించేది లేదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు హెచ్చరించారు. మంగళవారం చండూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెదక్ పార్లమెంటు సభ్యులు, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పి హత్యా రాజకీయాలు చేయాలని చూస్తోందన్నారు. ఇటువంటి పరిస్థితులకు ప్రజా బలమున్న బీఆర్ఎస్ వెదకడుగు వేసే ప్రసక్తే లేదని, ఇదంతా గమనిస్తున్న ప్రజలే కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ నాయకత్వానికి తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, బి ఆర్ టి యు నాయకులు గుండా లింగారెడ్డి, కట్ట శివరామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్థంతి



నల్లగొండలో..

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుఫ్ రెడ్డి, కౌన్సిలర్లు బొజ్జ శంకర్, బోగరి ఆనంద్, ఖయ్యూం బేగ్, బిక్షం యాదవ్, దేవుని మల్లయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, మామిడి కార్తీక్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సాగర్ రోడ్డులో ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ మెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ , కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీంగారు, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు అరిఫ్, దామరచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్న యాదవ్, మహిళా కాంగ్రెస్ నియేజకవర్గ అధ్యక్షురాలు ఇంజమూరి లలిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునురి బసవయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్ల లింగయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్కా రెడ్డి, ఓబీసీ నియోజకవర్గ అధ్యక్షులు కోట శ్రీనివాసరావు, గుడూరు సర్పంచ్ నూకపంగా శ్రీనివాస్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు జానపాటి రవి పాల్గొన్నారు.

చండూరు: ఇందిరా గాంధీ 39వ వర్ధంతిని చండూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని స్థానిక సాయి దుర్గ కమర్షియల్ కాంప్లెక్స్‌లో మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల లింగయ్య, నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇరిగి శంకర్, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షులు సైదులు, సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు కట్ట అంజయ్య, సర్వేషాచారి, కర్నాటి యాదయ్య, సంగేపు సురేష్, గుంటి మధు, మల్తుర్కర్ దేవా, బొమ్మ కంటి శేఖర్, వేంపాటి సంతోష్, కల్లెట్ల రాజు, ఎర్రజల్ల నాగేంద్ర, కల్లెట్ల నాగరాజు, బుచ్చల ప్రవీణ్, పన్నాల శ్యామ్, బొమ్మకంటి భరత్ పాల్గొన్నారు.



మిర్యాలగూడలో..

హాలియా: యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, తక్కెళపల్లి సైదులు, జగన్,యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు ముని నాయక్, కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి గుర్రం అమరేందర్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు సాజిద్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అజ్జు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు యడవెల్లి రంజిత్, గార్లపాటి గోవర్ధన్,సోషల్ మీడియా ఇన్ చార్జీ సింగారపు నాగేష్, హనుమంతరావు, జానారెడ్డి,నాగేందర్ నాయక్, పగిడిమర్రి కోటేష్, గార్లపాటి మహేష్, పోలే మధుసూదన్, మహేష్, జీవన్, నరేష్, సామేలు, మధు, నవీన్, నాగరాజ్ పాల్గొన్నారు.



హాలియాలో..



కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని రాందాస్ తండా గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త సభావత్ బిచ్చ(98)మృతి చెందగా.. నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవీందర్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. సంతాపం తెలిపిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, బీఆర్ఎస్ మండల ఎస్టి సెల్ మండల అధ్యక్షులు సభావత్ సర్దార్, సపావత్. తావుర్య, లచ్చ, మేగవత్ బాషా, హన్మంతు, లాల్య, చంద్రు, దీప్ల, సపావత్ శ్రీనివాస్, జబ్రూ కొట్య,శ్రీను ,మేగవత్, వినోద్, బాలాజీ, వడ్త్యా లచ్చిరాం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్.. టీడీపీ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడంతో నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులూ ఆనందంతో బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి, నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్.వి.యాదవ్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నల్గొండ పార్లమెంట్ అధికారప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, నల్గొండ పార్లమెంట్ కార్యనిర్వాహకకార్యదర్శి ఆకునూరి సత్యనారాయణ, నల్గొండ పార్లమెంట్ కార్యదర్శి ఎం.కె.ఐ.సిద్ధిక్, నాయకులూ పాలడుగు నాగరాజు,గోగుల నాగరాజు,తేలు రవి,వేములపల్లి బేబీ రాణి, మహేశ్వరం గోపాల్,గోవింద్ బాలరాజు, జంపాల చంద్రశేఖర్,దేప మోహన్ రెడ్డి, కాంచనపల్లి క్రాంతికుమార్, కూరపాటి కిషోర్, గంగాధర్ స్వరాజ్, గుత్తా శంకర్ రెడ్డి, భూతం వెంకటయ్య, కొండా జాఫర్, తోట నాగరాజు, అరెళ్ల కొండలు పాల్గొన్నారు.

కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా

రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్

నవతెలంగాణ -భువనగిరి

సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కులు ,వాటి పరిరక్షణ కోసం ఏఐటీయూసీ నిరంతరం కార్మిక వర్గానికి అండగా ఉండి పోరాడుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ అన్నారు. ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సీపీఐ జిల్లా కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ . కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, భువనగిరి మండల అధ్యక్షులు వల్దాస్ నర్సింహా, నాయకులు చొప్పరి సత్తయ్య, ముంతాజ్ బేగం, సంధ్య, లక్ష్మి, శాంతమ్మా, రమేష్, అశోక్, మల్లేష్, కృష్ణ, రవి, రాములు పాల్గొన్నారు.

కార్మికుల అండగా ఏఐటీయూసీ

యాదగిరిగుట్టటౌ : కార్మిక వర్గానికి ఎల్లప్పుడూ ఏఐటియుసి జెండా అండగా ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు.ఏఐటీయూసీ 14వ ఆవిర్భావ సభను పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా



జెండాను సంఘం జిల్లాఅద్యక్షుడు గోరేటి రాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోద మాట్లాడుతూ 103 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో శ్రామిక కార్మిక వర్గానికి ఏఐటీయూసీ భరోసాల నిలిచి,కార్మికులు చేపట్టిన పోరాట ఉద్యమాలతో అనేక హక్కులను సాధించిందన్నారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి జంగమ్మ ,కొల్లూరు రాజయ్య ,కళ్లెం కృష్ణ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహెందర్ ,కోఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు ,ఎర్ర శీను ,చందు నాయక్ ,తుమ్మల ఇస్తారి,సాయినాథ్ ,ప్రదీప్ సురపంగా అండాలు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వర్ధంతి



నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ మండల నాయకులు, మాజీఉపసర్పంచ్ పాక వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలోగ్రామస్తులు గడసందుల మడయ్య బండారు వెంకటేశం, నల్ల మాస బుచ్చమ్మ , పాక మహేష్ యాదవ్, సయ్యద్ ఇక్బాల్, ఈర్ల వెంకటేశం, భూష బోయిన దానయ్య, పెంటయ్య, జి హరీష్, మహేష్ లు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బ్లాక్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు బోయ రామచంద్రం, ముప్పిడి సైదులుగౌడ్, మల్కాపురం నర్సింహా, లందగిరి భీమయ్య, ఎమ్‌డి.ఖయ్యూమ్, చామకూర రాజయ్య, కేతరాజు అచ్చయ్య, కల్లెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేశ్‌గౌడ్, నల్ల నర్సింహా, సాతిరి రమేశ్, చెరుకు లింగస్వామిగౌడ్, తగరం నాగరాజు, పార శ్యామ్, ఎడ్ల లింగస్వామి పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: దండుమల్కాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డిల నేతృత్వంలో భారతదేశపు మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి మంగళవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి ఇందిరాగాంధీ ఎన్నో సేవలు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దండు మల్కాపురం గ్రామ మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, వార్డు సభ్యుల విజయ్ కుమార్ యాదవ్,దేప శ్యాంసుందర్ ముదిరాజ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్ రెడ్డి పై దాడి అమానుషం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తకోట. ప్రభాకర్ రెడ్డి పై జరిగిన దాడి అమానుషమని,ఆలేరు మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ బూడిద. బిక్షమయ్య గౌడ్ ఖండించారు. ఆలేరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. దుబ్బాక అభ్యర్థి కొత్తకోట.ప్రభాకర్ రెడ్డి పై అత్యాయత్నాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలను నిరసించరు. ఆలేరు నియోజకవర్గ ప్రజలు గతంలో ఒక ఓటు ఎమ్మెల్యేకు మరొక ఓటు ఎంపీ అయినటువంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అవకాశం ఇస్తే అతను ఐదు సంవత్సరాల కాలంలో ఆలేరు కానీ, నియోజకవర్గానికి కానీ ఒక రూపాయి ఖర్చు చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళ మాయమాటలు నమ్మవద్దని, ఆలేరును అభివృద్ధి చేసిన స్థానిక శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని, ఆలేరును రెవెన్యూ డివిజన్, స్థానిక హాస్పిటల్ వంద పడకలుగా చేయాలని ఎమ్మెల్యే ,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, 29వ తేదీన ఎమ్మెల్యే అడిగిన పనులు సమంజసమైనవని,వాటిని వెంటనే ఎన్నికల తర్వాత మూడు నాలుగు మాసాలలో పూర్తి చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో కష్టాలు టిఆర్ఎస్ ద్వారా లాభాలు

భువనగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి.

కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఎన్ని కష్టాలు పడ్డాము ప్రజలందరికీ తెలుసు అన్నారు తెలంగాణ వచ్చిన తర్వాత సాగు నీరు ద్వారా రైతులను తాగునీరు ద్వారా ప్రజలను కేసీఆర్ పథకాలు ఆదుకున్న విషయం అందరికీ తెలిసిందే ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ఈ రాష్ట్రంలో జరిగాయన్నారు ఎడారిలా ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఇప్పుడు పంటలతో పచ్చదనంతో ఉన్నాయన్నారు కాంగ్రెస్ చెప్పే మాయమాటలు వినకండి ఆలోచించి ఓటు వేయాలన్నారు లేదంటే నష్టపోతారని తెలిపారు రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు అలైన్మెంట్ కేంద్ర పరిధిలో ఉందన్నారు షార్ట్ లైట్ ద్వారా భూసేకరణ జరిగిందన్నారు రైతుల భూమి పోతే నాకు కూడా బాధగా ఉందన్నారు జరిగిన నష్టాన్ని పోల్చుకోవడానికి కృషి చేద్దామన్నారు అలాట్మెంట్ మార్చాలని మున్సిపల్ ద్వారా కూడా తీర్మానం చేశామన్నారు కేంద్రానికి కూడా నివేదికలు పంపమన్నారు కానీ దానికి ఒప్పుకోలేదు అన్నారు దీనిపై నా ప్రమేయం లేదన్నారు అయినా ప్రజల పక్షాన ఉండి రైతాంగానికి ఆదుకునే విధంగా కృషి చేస్తానన్నారు. రైతులు అపోహలకు పోవద్దన్నారు ఆలేరు మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ తరపున పోటీ చేసిన రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ లో చేరారని తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ వ్యభిచారం చేస్తున్నారని విమర్శించారు నోటుకు ఓటు కేసులో రేవంత్ రెడ్డి ఉన్నారని తెలిపారు . వాళ్ల పదవుల కోసం కాంగ్రెస్ కొల్లు రాజకీయాలు చేస్తుందన్నారు ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి టిఆర్ఎస్ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రంలోనీ గాంధీ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగినది. న సోమవారం దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పైన కాంగ్రెస్ నాయకుడు కత్తితో కడుపులో దాడి చేసినందుకు నిరసిస్తూ పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుందని తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ జన ప్రభంజనాన్ని తట్టుకోలేక ఇలాంటి కార్యక్రమాలకు ఆద్యం పోస్తుందని హెచ్చరించడం జరిగింది. ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్న రేవంత్ రెడ్డిని వెంటనే పీసీసీ అధ్యక్ష పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగీర్తి రాజిరెడ్డి, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సంధిలా భాస్కర్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, కాకల్ల ఉపేందర్, రైతు రైతు బంధు అధ్యక్షులు గౌట్ లక్ష్మణ్, శ్రీశైలం, షర్టు తిరుమలేష్, బెడిదే వీరేశం,ప్రమోద్ సింగ్, ధర్మేందర్, జస్వంత్, పల్లె సంతోష్,రాజు ,నవీన్, భగత్ సింగ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు మహాసభ జిల్లా అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-తుర్కపల్లి

తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన సుంకరి శెట్టయ్యను తుర్కపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, ఆలేరు నియోజకవర్గ సేవాలాల్ సంఘం అధ్యక్షుడు భూక్య రవీందర్ నాయక్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బోరెడ్డి రాంరెడ్డి, బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఏసబోయిన రాజయ్య, ఏఎంసీ డైరెక్టర్లు గుంటి శ్రీశైలం, వెంకటేశం, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయక్ ,నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్ ,నాయకులు కల్లూరి నరసింహారెడ్డి ,పాండు, అన్నారం రాజు, కనక నాగరాజు, పుల్లోల క్రాంతి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'సారు... మీ ఆశీర్వాదం కావాలి'

నవతెలంగాణ - భువనగిరి

టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి నీ టిఆర్ఎస్ యువనేత మన్విత రెడ్డి కలిసి తన తండ్రి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపించాలని కోరుతూ మంగళవారం విన్నవించుకున్నారు. పట్టణంలో వార్డు వార్డుకు తిరుగుతూ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లారు. ఆయన సాదరంగా ఆహ్వానం పలికారు బి ఆర్ ఎస్ నియోజకవర్గం లో తప్పక గెలుస్తుందని రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి మరోసారి ముఖ్యమంత్రి అవుతాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట పట్టణ కేంద్రానికి చెందిన రాగిరి రుద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గండ్ల నర్సింగరావు, ,ఎర్రగోకుల వినోద్,చింతం వేణు, కొన్నె విజయ్, సంగం వేణుగోపాల్, సంగం ఆంజనేయులు, కోయ మధు,ఊట్కూరి లక్ష్మన్ ,రాగిరి బాలయ్య పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా ఫైలేరియా ట్రాన్సిషన్ అస్మెట్ సర్వే

నవతెలంగాణ-భువనగిరి

ట్రాన్సిషన్ అస్మెట్ సర్వే వ్యాధి విస్తరణ నిర్ధారణ కోసం జిల్లాలో 18 గ్రామాల్లో బోదకాలు నిర్ధారణ అక్టోబర్ 31 నుండి నవంబర్ 3 వరకు రాత్రి సర్వే ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు మంగళవారం గుండాల మాదాపురం, హనుమాపురం, పుట్టపాక, చల్లూరు, ఆరు గ్రామాలలో రాత్రి 8 గంటల నుండి 11 గంటల వరకు 20 సంవత్సరాలు పైబడిన వారిని ప్రతి గ్రామంలో 300 చొప్పున ఆరు గ్రామాలలో 1800 మందికి రక్త నమూనాలు సేకరించామన్నారు. ఈ రక్త నమూనాలు బోదకాలు వ్యాధి నిర్ధారణ కొరకు పరిక్షించడం జరుగుతుంది. బోదకాలు వ్యాధి నిర్ధారణ ఐన వారికి చికిత్స అందించడం జరుగుతుంది అని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ. పరిపూర్ణాచారి గారు తెలియచేసినారు. మన జిల్లాలో 2010 బోదకాలు వ్యాదిగ్రస్తులను గుర్తించి వారందరికి మార్బిడిటి మేనేజ్మెంట్ కిట్స్ పంపిణి చేయడం జరిగింది అని తెలియచేసినారు. రాత్రిపూట నిర్వహించు ఈ సర్వే కార్యక్రమములో జిల్లా మలేరియా అధికారి డా. పి. వినోద్ గారు సహాయ మలేరియా అధికారి శ్రీ. మధుమోహన్ గారు, సబ్ యూనిట్ ఆఫీసర్స్ శ్రీ. గుత్తి మల్లిఖార్జున్, శ్రీ. ప్రభాకర్ మరియు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ శాఖ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు ఈడ్డుల మస్తాన్ బాబు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి గ్రామ గ్రామాన ప్రజలకు చేరవేయాలని ఆయన కోరారు.అనంతరం వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎలువర్తి యాదగిరి,ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ,పిఎసిఎస్ డైరెక్టర్ చౌడి బాలరాజు,రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ సుంకరి సత్యనారాయణ,రైతుబంధు గ్రామ కమిటీ చైర్మన్ బోయిని లింగస్వామి,బిఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి మహంకాళి వృద్ధి,బీఆర్ఎస్ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.